VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్
బుధవారం 29.04.2026

సంపుటి: 07 సంచిక: 321
పేజీలు: 12 వెల: రూ. 5/

Velthuru Newspaper

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH



## నేడే పదో తరగతి ఫలితాలు

2

- పరీక్షల విభాగం అధికారిక ప్రకటన
- ప్రభుత్వ సలహాదారు కేశవరావు చేతుల మీదుగా విడుదల
- 5.15 లక్షల మంది విద్యార్థుల ఉత్కంఠకు తెర
- మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు పరీక్షలు
- 23తో మూల్యాంకనం పూర్తి
- మే తొలి వారంలోనే ఫలితాలపై ముందస్తు సంకేతాలు



## ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు మరింత పెంపు

2

- ఇరాన్‌పై ఒత్తిడిని పెంచే దిశగా అమెరికా కొత్త నిర్ణయం
- విమానయాన సంస్థలతో లావాదేవీలకు నో చెప్పిన యూఎస్ ట్రెజరీ
- ఆంక్షలు ఉల్లంఘిస్తే విదేశీ కంపెనీలకూ కఠిన చర్యలు
- ఎక్స్ వేదికగా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ హెచ్చరిక
- జెట్ ఇంధనం, క్యాటరింగ్ సేవలు నిలిపివేయాలని సూచన
- విదేశీ ప్రభుత్వాల పరిధిలోని సంస్థలకూ స్పష్టమైన ఆదేశాలు



2

## ముఖ్యమంత్రి మౌలిక వసతులపై ఫోకస్ పెట్టాలి

- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ



## న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ హత్య కేసు దోషి

- 31 ఏళ్ల జైలు జీవితం తర్వాత కొత్త జీవన ప్రారంభం
- తమిళనాడు-పుదుచ్చేరి బార్‌లో పేరరివాళన్ నమోదు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో 2022లో విడుదల
- బెంగళూరులో న్యాయవిద్య పూర్తి చేసిన మాజీ ఖైదీ
- ఆల్ ఇండియా బార్ పరీక్షలో ఉత్తీర్ణత

2



2

## తెలంగాణకు కొత్త డీజీపీగా సీవీ ఆనంద్

- రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు కొత్త నాయకత్వం
- సీవీ ఆనంద్‌ను డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఈ నెల 30న రిటైర్మెంట్
- యూపీఎస్సీ పంపిన అర్హుల జాబితా నుంచి ఎంపిక
- 1994 బ్యాచ్ ఐపీఎస్‌లలో సీనియారిటీ ఆధారంగా నిర్ణయం
- పోటీలో వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యమిశ్రా
- సుదీర్ఘ అనుభవం ఉన్న అధికారికి బాధ్యతలు



# కాళేశ్వరంపై సీబీఐ దిశగా ప్రభుత్వం దూకుడు

- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీబీఐ విచారణకు ఒత్తిడి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- చట్టపరమైన అడ్డంకులు లేవని న్యాయ నిపుణుల స్పష్టీకరణ తక్షణ చర్యలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- సీబీఐకి లేఖతో పాటు ప్రత్యక్షంగా వినతిపత్రం ఇవ్వాలన్న సూచన
- హైకోర్టు తీర్పు తర్వాత కార్యాచరణ వేగవంతం
- పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చెల్లుబాటు అయ్యిందేనని నిపుణుల అభిప్రాయం
- సుప్రీంకోర్టు న్యాయ నిపుణులతో ప్రభుత్వ చర్చలు ఉన్నత స్థాయి సమీక్షలో కీలక నిర్ణయాలు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:

కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలకు దిగి వచ్చింది. ప్రాజెక్ట్‌లో జరిగిన అనుమానాస్పద వ్యవహారాలపై సీబీఐ విచారణ జరగాల్సిందేనన్న దృఢసంకల్పంతో ముందుకు సాగుతోంది. ఈ మేరకు సీబీఐపై ఒత్తిడి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించిన అనంతరం, ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై తక్షణమే విచారణ చేపట్టాలని కోరుతూ సీబీఐకి లేఖ రాయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అవసరమైతే సీబీఐ డైరెక్టర్ అపాయింట్‌మెంట్ తీసుకుని నేరుగా కలిసి వినతిపత్రం సమర్పించాలని మంత్రులకు సూచించారు. ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. న్యాయ నిపుణులు ఈ సందర్భంగా కీలక అంశాలను వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రస్తుతం ఏ కోర్టులోనూ కేసులు పెండింగ్‌లో లేవని, అందువల్ల సీబీఐ విచారణ

..మిగతా 2లో

## మిజోరాంలో డ్రగ్స్, అక్రమ ఆయుధాల సరఫరాపై ఉక్కుపాదం మోపండి

- రెండోరోజు మిజోరాంలోని సియాహ జిల్లాలో కేంద్ర ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై సమీక్ష
- కేంద్ర మంత్రిని కలిసిన మిజోరాం రాష్ట్ర బీజేపీ నేతలు
- మిజోరాంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చ



2

# మహిళా రిజర్వేషన్ అమలు చేసి తీరుతాం



- ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన
- మహిళల రాజకీయ భాగస్వామ్యానికి కీలక అడుగంటూ వ్యాఖ్యలు
- 40 ఏళ్లుగా బిల్లును అడ్డుకున్నారంటూ కాంగ్రెస్, ఎస్పీపై ఆరోపణలు
- సాధారణ కుటుంబాల మహిళలు శాసనసభలకు రావాలని మోదీ సంకల్పం
- కుటుంబ రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్న విమర్శ

వారణాసి వెలుతురు ఏప్రిల్ 28:

వారణాసిలో నిర్వహించిన సభలో ప్రధాని నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్లుపై కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసిందని, కానీ ప్రతిపక్షాల రాజకీయ ప్రయోజనాల కారణంగా ఈ బిల్లు అమలులోకి రాలేదని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ వంటి పార్టీలు మహిళా రిజర్వేషన్‌కు అడ్డంకిగా మారాయని ఆరోపించారు. మహిళలు అభివృద్ధి చెందడం, వారు శాసనసభలు, పార్లమెంట్‌లలో అడుగుపెట్టడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని మోదీ వ్యాఖ్యానించారు. గత 40 ఏళ్లుగా ఈ బిల్లును కావాలనే

..మిగతా 11లో



11

## ప్రపంచస్థాయిలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం

ప్రజలను కూడా ఇందులో భాగస్వామ్యం చేస్తాం

- భవిష్యత్ తరాలకు ఆదర్శ నగరంగా ఫ్యూచర్ సిటీ రూపకల్పన
- గ్రామాల విలీనానికి ప్రజాభిప్రాయ సేకరణకు సీఎం సూచనలు
- సర్పంచ్‌ల వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు



## రెండోరోజూ పెట్రో కష్టాలు

- వాహనాల బారులు
- రాష్ట్ర వ్యాప్తంగా ఇబ్బందులు

11



## ఖర్గేతో హర్కర్ వేణుగోపాల్ రావు భేటీ

మహారాష్ట్రంలోని ఎస్ఎస్ఏ వ్యవహారాలపై చర్చ

11



2

## ఇంధన సంక్షోభంతో ప్రజలను బలిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- మిత్రులారా ఇది సాధారణ సమస్య కాదు! ఇది దేశాన్ని కుదిపేస్తున్న సంక్షోభం!
- పి ప్రసన్నకుమార్ శర్మ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

## గూగుల్ రాక ఏపీకి గేమ్ ఛేంజర్

- సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి
- విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు భూమి పూజ
- రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా ఈ రోజు: సీఎం

11




2

## ఉగ్రవాదానికి ఆశ్రయమిస్తే తాట తీస్తాం

- ఎస్‌సీఓ వేదికగా కేంద్ర రక్షణశాఖ మంత్రి ఘాటు హెచ్చరికలు
- ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలు ఐక్యంగా పోరాడాలన్న పిలుపు
- కిర్గిస్థాన్‌లో జరిగిన రక్షణ మంత్రుల సమావేశంలో ప్రసంగం
- పహల్గాం ఉగ్రదాడిని గుర్తుచేసిన రాజ్‌నాథ్ సింగ్
- 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత్ కఠిన వైఖరి
- ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పు అన్న వ్యాఖ్య
- సీమాంతర ఉగ్రదాడులపై పరోక్షంగా పాకిస్థాన్‌కు హెచ్చరిక
- ద్వంద్వ ప్రమాణాలకు తావులేదన్న రక్షణ మంత్రి

2



# కాళేశ్వరంపై సీబీఐ దిశగా ప్రభుత్వం దూకుడు

**మొదటిపేజీ తరువాయి**

ప్రారంభించేందుకు ఎలాంటి చట్టపరమైన అడ్డంకులు లేవని స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వానికి పెద్ద ఊరటగా భావిస్తున్నారు. అలాగే హైకోర్టు పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు, ఆ కమిషన్ ఇచ్చిన నివేదికను తప్పుపట్టలేదని, అవి చెల్లుబాటులో ఉన్నాయని న్యాయ నిపుణులు వివరించారు. దీంతో ఆ నివేదిక ఆధారంగా ముందడుగు వేయడానికి మార్గం సుగమమైందని అధికారులు భావిస్తున్నారు. సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయ నిపుణుడు అభిషేక్ సింఘ్వీతో కూడా ప్రభుత్వం చర్చలు జరిపింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై సింఘ్వీ సూచనలు ఇచ్చినట్లు సమాచారం. ఈ సమీక్ష సమావేశంలో రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ ఈఎన్సీ శ్రీధర్, సలహాదారు ఆదిత్య నాథ్ దాస్ తదితరులు పాల్గొన్నారు. మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీబీఐ విచారణ దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. న్యాయపరంగా ఎలాంటి అడ్డంకులు లేవన్న నిపుణుల అభిప్రాయంతో, త్వరలోనే ఈ వ్యవహారం మరింత మలుపు తిరిగే అవకాశం కనిపిస్తోంది.

# న్యాయవాదిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ హత్య కేసు దోషి

తమిళనాడు వెలుతురు ఏప్రిల్ 28:

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషిగా శిక్ష అనుభవించిన ఎ.జి. పేరరివాళన్ ఇప్పుడు న్యాయవాదిగా కొత్త జీవితాన్ని ప్రారంభించారు. తమిళనాడుపుదుచ్చేరి బార్ అసోసియేషన్‌లో తన పేరు నమోదు చేసుకుని అధికారికంగా అడ్వకేట్‌గా మారారు. దాదాపు 31 ఏళ్లపాటు జైలు జీవితం గడిపిన ఆయన, 2022లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విడుదలయ్యారు. విడుదల అనంతరం తన విద్యను కొనసాగిస్తూ, బెంగళూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లా కాలేజీలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. డిగ్రీ పూర్తి చేసిన తరువాత 2025లో నిర్వహించిన ఆల్ ఇండియా బార్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. త్వరలోనే మద్రాస్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పేరరివాళన్, జైళ్లలో సరైన న్యాయ సహాయం లేక మగ్గిపోతున్న వేలాది మంది ఖైదీల కోసం పని చేయడమే తన లక్ష్యమని వెల్లడించారు. ముఖ్యంగా నిరుపేద జీవిత ఖైదీలకు న్యాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గతానికి వస్తే, 1991 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబదూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో ఆయన మృతి చెందారు. ఈ కేసులో బాంబు తయారీకి అవసరమైన రెండు బ్యాటరీలను కొనుగోలు చేసి అందించారనే ఆరోపణలతో 19 ఏళ్ల వయసులోనే పేరరివాళన్ అరెస్టయ్యారు. ఈ కేసులో 1998లో ఉగ్రవాద వ్యతిరేక కోర్టు ఆయనకు మరణశిక్ష విధించింది. అనంతరం 2014లో సుప్రీంకోర్టు ఈ శిక్షను జీవిత ఖైదుగా మార్చింది. తరువాత క్షమాభిక్ష ప్రక్రియలో భాగంగా రాష్ట్ర గవర్నర్ అనుమతితో ఆయన విడుదలకు మార్గం సుగమమైంది. చివరికి సుప్రీంకోర్టు ఉత్తర్వులతో 2022లో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జైలు జీవితం అనంతరం విద్యాభ్యాసం పూర్తి చేసి న్యాయవాదిగా మారడం పేరరివాళన్ జీవితంలో కీలక మలుపుగా భావిస్తున్నారు. సమాజంలో న్యాయం అందని వర్గాలకు సహాయం చేయాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు. మొత్తంగా, ఒకప్పుడు దేశాన్ని కుదిపేసిన కేసులో దోషిగా నిలిచిన వ్యక్తి ఇప్పుడు న్యాయవాదిగా మారడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

# ఇంధన సంక్షోభంతో ప్రజలను బలిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:



మిత్రులారా ఇది సాధారణ సమస్య కాదు!
ఇది దేశాన్ని కుదిపేస్తున్న సంక్షోభం!
ఈ రోజు మన దేశంలో పరిస్థితి ఏంటి?
పెట్రోల్ లేదు, డీజిల్ లేదు, గ్యాస్ లేదు,
ప్రజలు బంకుల దగ్గర తిరుగుతున్నారు, కానీ చేతిలో ఖాళీ బాటిల్ తప్ప ఇంకేం లేదు! ప్రతి రోజూ తమ వాహనాల్లో గంటల తరబడి పెట్రోల్ బంక్ ల దగ్గర నిలబడినా దొరకని పరిస్థితి చివరికి పెట్రోల్ బంకుల దగ్గర ట్రాఫిక్ జామ్,

**ఇది ఎవరి వైఫల్యం? ఇది కేంద్ర ప్రభుత్వ వైఫల్యం కాదా?**

దేశాన్ని నడపాల్సిన వారుప్రజల సమస్యలు చూడాల్సిన వారు ఈ రోజు ఎక్కడున్నారు?
మిత్రులారా అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగితే ముందుగానే చర్యలు తీసుకోవాల్సింది కేంద్రం కాదా?
మన దేశానికి అవసరమైన ఇంధన నిల్వలు సిద్ధంగా ఉంచాల్సింది కాదా?
కానీ ఏం చేశారు? దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టి విదేశీ ఒత్తిడికి లొంగిపోయి, భారత ప్రజలను ఈ కష్టాల్లోకి నెట్టారు! తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి దారుణం! పెట్రోల్ బంకుల దగ్గర "NO STOCK" బోర్డులు వరుసగా! ఇరవై బంకులు తిరిగితే ఒక బంకులో కొద్దిగా ఇంధనం! ఇది అభివృద్ధి అంటారా? ఇది "నూతన భారత్" అంటారా?

**గ్యాస్ లేదు, టిఫిన్ సెంటర్లు మూతపడుతున్నాయి!**

ఇడ్లీ, దోసా అమ్ముకునే పేదవాడి జీవితం ఆగిపోతోంది! రోజు కూలి చేసుకునే వాడు తన పిల్లలకు భోజనం పెట్టలేక ఏడుస్తున్నాడు!

**ఇది పాలనా? లేక ప్రజలపై శిక్షా?**

డబ్బున్నవాడికి కూడా హోటల్‌లో తినలేని పరిస్థితి!
పేదవాడికి రోడ్డుపై తినే అవకాశం కూడా లేదు!
ఇంత దారుణ పరిస్థితి ఈ దేశంలో ఎప్పుడైనా చూశామా?

**కేంద్రం చెప్పాలి —**

దేశంలో ఇంధన నిల్వలు ఎంత ఉన్నాయి?
ఎన్ని రోజులు సరిపోతాయి?
ఎందుకు ప్రజలకు నిజం చెప్పడం లేదు?
మిత్రులారా...
ఇది కేవలం ఇంధన సంక్షోభం కాదు! ఇది కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం! ఇది తప్పుడు విదేశాంగ విధానం ఫలితం!
రష్యా వంటి మిత్ర దేశాలను దూరం చేసి అమెరికా ముందు మోకరిల్లితే దేశం ఇలాగే ఇబ్బందులు పడాల్సిందే!
అయితే కూడా బీజేపీ నాయకులు ఏమి చేస్తున్నారు? ప్రజల కోసం పోరాడుతున్నారా? లేదు! వాళ్లు ఎన్నికల కోసం పరిగెడుతున్నారు! కుర్చీల కోసం పోరాడుతున్నారు!
ప్రజల బాధలు వాళ్లకు కనిపించడం లేదు!

**మిత్రులారా... ఇది గుర్తుంచుకోండి**

ప్రజలను మోసం చేసే ప్రభుత్వాలు ఎక్కువ రోజులు నిలవవు! ఈ రోజు మీరు ఎదుర్కొంటున్న కష్టాలు...
రేపు ఓటు రూపంలో సమాధానం ఇస్తాయి!

**ప్రజలారా... ప్రశ్నించండి!**

ఈ ప్రభుత్వం ఏం చేసింది అని అడగండి!
మీ భవిష్యత్తు కోసం... మీ పిల్లల కోసం...
సరైన నిర్ణయం తీసుకోండి!

**ఇప్పటికైనా కేంద్రం మేల్కొనాలి!**

ఇంధన సరఫరాను వెంటనే సరిచేయాలి!
ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలి! లేకపోతే ఈ దేశ ప్రజలు ఆందోళన బాట పట్టె అవకాశం ఉంది, ఇది బిజెపి పార్టీ కి వ్యతిరేకంగా తీర్పు చాలా గట్టిగా ఉంటుంది!

**జాగ్రత్త బీజేపీ!**

ప్రజల కోపం ఎప్పుడెప్పుడు విరుచుకుపడుతుందో చెప్పలేం!

# ఉగ్రవాదానికి ఆశ్రయమిస్తే తాట తీస్తాం

న్యూఢిల్లీ వెలుతురు 28:

ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన ఘాటుగా హెచ్చరించారు. కిర్గిస్థాన్‌లో నిర్వహించిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన, అంతర్జాతీయ వేదికపై భారత్ ధోరణిని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గతేడాది జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ, ఆ ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందన్నారు. అమాయక ప్రజలపై జరిగిన దాడులు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగించాయని చెప్పారు. దాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ, ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా వారిని విడిచిపెట్టబోమని భారత్ స్పష్టంగా చాటిందన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉగ్రవాదమే ప్రస్తుతం ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా మారిందని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదం కారణంగా అనేక దేశాలు వివిధ రకాల సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా సీమాంతర ఉగ్రదాడుల సమస్యను విస్మరించకూడదని హెచ్చరించారు. పాకిస్థాన్ పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించకపోయినా, ప్రభుత్వ మద్దతుతో జరిగే ఉగ్ర కార్యకలాపాలపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు ఎలాంటి స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు, వారికి ఆర్థిక లేదా ఇతర సహాయం అందించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీఓ దేశాలు వెనుకాడకూడదని పిలుపునిచ్చారు.

ఇక ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఘర్షణలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా జరిగిన యుద్ధాలు, ఘర్షణల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఉగ్రవాద బెదిరింపులను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇక ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలనే అనుసరించాలని ఆయన సూచించారు. సంభాషణ, చర్చల ద్వారానే దీర్ఘకాలిక శాంతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు కలిసి పనిచేస్తేనే ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించగలమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ రక్షణ రంగంలో భారత్ కీలక స్థానంలో ఉందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. రక్షణ వ్యయంలో ప్రపంచంలోని అగ్రదేశాల్లో భారత్ స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. భద్రతా అవసరాల దృష్ట్యా రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మొత్తంగా, ఎస్‌సీఓ వేదికగా భారత్ ఉగ్రవాదంపై తన కఠిన వైఖరిని మరోసారి ప్రపంచానికి చాటింది. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు అంతర్జాతీయ సహకారం అవసరమని రాజ్‌నాథ్ సింగ్ చేసిన పిలుపు ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు మరింత పెంపు

ఇరాన్ వెలుతురు ఏప్రిల్ 28:

ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌కు చెందిన విమానయాన సంస్థలతో ఎలాంటి లావాదేవీలు జరపవద్దని విదేశీ కంపెనీలకు యూఎస్ ట్రెజరీ శాఖ స్పష్టమైన సూచనలు జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అతిక్రమించే సంస్థలు కూడా ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ మేరకు అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇప్పటికే ఆంక్షలు ఎదుర్కొంటున్న ఇరాన్ విమానయాన సంస్థలతో లావాదేవీలు కొనసాగిస్తే, సంబంధిత విదేశీ సంస్థలపైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విదేశీ ప్రభుత్వాల పరిధిలో పనిచేసే కంపెనీలు ఇరాన్ విమానాలకు జెట్ ఇంధనం, క్యాటరింగ్, ల్యాండింగ్ ఫీజులు, నిర్వహణ వంటి సేవలను అందించకుండా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని యూఎస్ ట్రెజరీ సూచించింది. ఈ చర్యల ద్వారా ఇరాన్ విమానయాన రంగాన్ని అంతర్జాతీయంగా ఒంటరిని చేయాలన్న లక్ష్యంతో అమెరికా ముందుకు సాగుతోంది. ఇరాన్‌పై 'ఎకనామిక్ ఫ్యూరీ' కింద ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడంలో యూఎస్ ట్రెజరీ వెనకాడదని స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. ఇప్పటికే అమలులో ఉన్న ఆంక్షలను కఠినంగా అమలు చేయడంతో పాటు, కొత్త మార్గాల్లో కూడా ఒత్తిడి పెంచే వ్యూహాన్ని అమెరికా అనుసరిస్తోంది. ఇక వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ నౌకల రాకపోకలపై అమెరికా పర్యవేక్షణ కొనసాగుతోంది. ఈ చర్యలు టెహ్రాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామాల మధ్య అమెరికాఇరాన్ మధ్య మలివిడత చర్చలపై అనిశ్చితి నెలకొంది. దౌత్యపరమైన చర్చలు ఎటువంటి దిశగా సాగుతాయన్నది స్పష్టత రాకముందే అమెరికా నుంచి ఇలాంటి కఠిన హెచ్చరికలు రావడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మొత్తంగా, ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని పెంచేందుకు అమెరికా తీసుకుంటున్న తాజా చర్యలు భవిష్యత్‌లో అంతర్జాతీయ రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# తెలంగాణకు కొత్త డీజీపీగా సీవీ ఆనంద్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:

తెలంగాణ రాష్ట్రానికి నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డీజీపీగా ఉన్న శివధర్‌రెడ్డి ఈ నెల 30న పదవీ విరమణ పొందనుండగా, ఆయన స్థానంలో సీవీ ఆనంద్ బాధ్యతలు చేపట్టనున్నారు. డీజీపీ నియామక ప్రక్రియలో భాగంగా ఇటీవల యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ఈ జాబితాలో 1994 బ్యాచ్‌కు చెందిన ముగ్గురు సీనియర్ అధికారులు——సీవీ ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యమిశ్రా——పేర్లు ఉన్నాయి. ఈ ముగ్గురిలో సీనియారిటీ, సేవా అనుభవం, పరిపాలనా సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం సీవీ ఆనంద్‌ను డీజీపీగా ఎంపిక చేసింది.

ఆయనకు పోలీస్ శాఖలో విశేష అనుభవం ఉండటం, కీలక పదవుల్లో పనిచేసిన అనుభవం ఉండటం ఎంపికలో కీలకంగా నిలిచినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. సీవీ ఆనంద్ గతంలో వివిధ బాధ్యతల్లో పనిచేసి తన ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా నగర పోలీసింగ్, నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ వంటి రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు మంచి ఫలితాలను ఇచ్చినట్లు గుర్తింపు ఉంది. ఇక ప్రస్తుతం డీజీపీగా ఉన్న శివధర్‌రెడ్డి పదవీ విరమణతో రాష్ట్ర పోలీస్ శాఖలో కీలక మార్పు చోటుచేసుకోనుంది. కొత్త డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్న సీవీ ఆనంద్‌కు చట్టంసువ్యవస్థ పరిరక్షణ, నేరాల నియంత్రణ, సాంకేతిక ఆధునికీకరణ వంటి అంశాలు ప్రధాన సవాళ్లుగా నిలవనున్నాయి. రాష్ట్రంలో పెరుగుతున్న పట్టణీకరణ, ట్రాఫిక్ సమస్యలు, సైబర్ నేరాలు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో సీవీ ఆనంద్ నాయకత్వంలో పోలీస్ వ్యవస్థలో కొత్త మార్పులు, సంస్కరణలు రావచ్చని అధికారులు భావిస్తున్నారు. మొత్తంగా, సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్‌ను డీజీపీగా నియమించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనుభవానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. త్వరలోనే ఆయన బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు నాయకత్వం వహించనున్నారు.

# ముఖ్యమంత్రి మౌలిక వసతులపై ఫోకస్ పెట్టాలి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్ల వద్ద మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికు బహిరంగ లేఖ రాశారు. ముఖ్యంగా చర్లపల్లి మరియు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ల పరిసరాల్లో రోడ్లు, పార్కింగ్ సమస్యలను లేఖలో ప్రస్తావిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం, చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత మౌలిక వసతులు సరిపోవడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్ల విస్తరణ పనులు చేపట్టి ట్రాఫిక్ సమస్యలను తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా, చర్లపల్లి స్టేషన్ వద్ద పార్కింగ్ సమస్య తీవ్రంగా ఉందని లేఖలో ప్రస్తావించారు. వాహనాలను నిలిపే స్థలం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా స్టేషన్ సమీపంలో అదనంగా ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని ఆయన కోరారు. సరైన పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తే ప్రయాణికులకు సౌకర్యం పెరుగుతుందని, ట్రాఫిక్ కూడా కొంత వరకు నియంత్రణలోకి వస్తుందని తెలిపారు. మఇక సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అక్కడి రోడ్లు ఇరుకుగా ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు తరచూ ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. దేశంలోని ముఖ్యమైన రైల్వే జంక్షన్‌లలో ఒకటైన సికింద్రాబాద్ స్టేషన్ వద్ద ఈ సమస్యలు ఉండటం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. ఇప్పటికే ప్రారంభమైన రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల రద్దీ రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రెండు స్టేషన్ల వద్ద మౌలిక వసతుల అభివృద్ధి అత్యవసరమని ఆయన లేఖలో స్పష్టం చేశారు. రైల్వే శాఖతో సమన్వయం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమి, సదుపాయాలు అందిస్తే సమస్యలు త్వరగా పరిష్కారం కావచ్చని సూచించారు. ఈ అంశాలను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన లేఖలో విజ్ఞప్తి చేశారు. మొత్తంగా, నగర అభివృద్ధిలో కీలకమైన రైల్వే స్టేషన్ల పరిసరాల్లో ఉన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ లేఖ ద్వారా కేంద్ర మంత్రి ప్రాధాన్యతను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుంటుందా లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## మిజోరాంలో డ్రగ్స్, అక్రమ ఆయుధాల సరఫరాపై ఉక్కుపాదం మోపండి

మిజోరాం వెలుతురు ఏప్రిల్ 28:

బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల నుండి మిజోరాం రాష్ట్రంలోకి అక్రమంగా డ్రగ్స్, ఆయుధాల సరఫరా జరగకుండా ఉక్కుపాదం మోపాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మిజోరాం పోలీసులతోపాటు అసోం రైఫిల్స్ విభాగ అధికారులను కోరారు. మిజోరాం పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రెండోరోజు రాష్ట్రంలోని సియాహ జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రాధాన్య కార్యక్రమాల పురోగతిపై ఆ జిల్లా అధికారులతో రాష్ట్ర రాజధాని ఐజ్వాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. విద్య, వైద్య రంగాలకు సంబంధించి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రోడ్లు, రైల్, టెలి కమ్యూనికేషన్ రంగాల్లో పురోగతిపై ఆరా తీశారు. కేంద్ర ప్రాధాన్యమిస్తున్న ఆయిల్ పాం సాగు విస్తీర్ణ లక్ష్యాన్ని చేరుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. డ్రగ్స్, అక్రమ ఆయుధాలు, సైబర్ క్రైం కేసుల నమోదుపై ఆరా తీశారు. సియాహా జిల్లా అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని పేర్కొన్న కేంద్ర మంత్రి... శాఖల వారీగా అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి పంపాలని సంబంధిత జిల్లా కలెక్టర్ కు సూచించారు. మరోవైపు ఐజ్వాల్ లో బస చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మిజోరాం రాష్ట్ర బీజేపీ నేతలు కలిశారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రిని సన్మానించారు. ఈఈ సందర్భంగా మిజోరాంలో బీజేపీ పరిస్థితి, పార్టీ బలోపేతంపై ఆయా నేతలతో బండి సంజయ్ చర్చించారు. ఈశాన్య రాష్ట్రాలకు కనీవినీ ఎరగని రీతిలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నందున శాఖల వారీగా ఎన్ని నిధులను ఖర్చు చేస్తోంది? ఏయే గ్రామాలకు ఎంత వెచ్చిస్తోంది? అనే వివరాలను సేకరించి మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయా నేతలకు కేంద్ర మంత్రి సూచించారు. అట్లాగే ఇంటింటికీ వెళ్లి మోదీ ప్రభుత్వం మిజోరాం అభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలను, నిధుల కేటాయింపు వివరాలతో కరపత్రాలను ముద్రించి ఇంటింటికీ పంపిణీ చేయాలని, ప్రతి కూడలిలో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు లాల్‌డుహావ్మా పచువ్, లాల్‌ఫాక్‌జువాలా హౌజెల్, కోశాధికారి సందీప్ అగర్వాల్ కార్యదర్శులు లాల్‌సాంగ్జువాలి జెన్, వివిధ మోర్చాల రాష్ట్ర నేతలు, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు మరువాటి హౌజెల్, సీ. లాల్‌బియాక్కిమి, జసింటా కోల్నీ స్టేట్ సెక్రటరీ, లాల్‌రెంసాంగి ఫనాయ్, వాన్‌లాల్‌హ్మంగైహా, విలియమ్ రినావ్మా పచువ్ తదితరులున్నారు.

# నేడే పదో తరగతి ఫలితాలు



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:

తెలంగాణలో పదో తరగతి (ఎస్ఎస్‌సీ) పరీక్షలకు హాజరైన లక్షలాది మంది విద్యార్థుల ఉత్కంఠకు తెరపడే సమయం వచ్చేసింది. రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారికంగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈసారి ఫలితాల విడుదలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఈ ఫలితాలను ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు సమాచారం. ఫలితాల విడుదలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పరీక్షల విభాగం వెల్లడించింది. ఫలితాల ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్ విద్యా ప్రణాళికలకు కీలక దిశానిర్దేశం లభించనుంది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ప్రధాన పరీక్షలు మార్చి 14న ప్రారంభమై ఏప్రిల్ 13న ముగిశాయి. మొత్తం పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఎక్కడా పెద్దగా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణను బలోపేతం చేయడంతో పాటు కాపీయింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈసారి సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరితో పాటు ప్రైవేట్ అభ్యర్థులు కూడా పరీక్షలు రాశారు. భారీ సంఖ్యలో విద్యార్థులు పరీక్షలకు హాజరుకావడంతో మూల్యాంకన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం పరీక్షల విభాగానికి ఒక పెద్ద సవాలుగా నిలిచింది. అయితే, ముందస్తుగా సిద్ధం చేసిన ప్రణాళిక ప్రకారం జవాబుపత్రాల మూల్యాంకనాన్ని వేగంగా పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రాల్లో ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి ఈ నెల 23వ తేదీ నాటికి మూల్యాంకన ప్రక్రియను పూర్తిచేశారు. అనంతరం మార్కుల నమోదు, సాంకేతిక తనిఖీలు, డేటా ధృవీకరణ వంటి ప్రక్రియలను పూర్తి చేశారు. ప్రారంభంలో మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని అధికారులు సంకేతాలు ఇచ్చారు. అయితే, అన్ని ప్రక్రియలు ముందుగానే పూర్తవడంతో షెడ్యూల్ కంటే ముందుగానే ఈనెల 29న ఫలితాలు విడుదల చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో విద్యార్థుల నిరీక్షణకు కొంత ముందుగానే ముగింపు లభించింది. ఫలితాలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచనున్నారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను వీక్షించవచ్చు. ముఖ్యంగా ఈనాడు.నెట్ వంటి వెబ్‌సైట్లలో కూడా ఫలితాలను సులభంగా తెలుసుకునే సదుపాయం కల్పించారు. అదేవిధంగా అధికారిక వెబ్‌సైట్లలో కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ఈసారి గ్రేడింగ్ విధానం, మార్కుల కేటాయింపు, పాస్ శాతం వంటి అంశాలపై విద్యార్థుల్లో ఆసక్తి నెలకొంది. కరోనా తర్వాత విద్యా వ్యవస్థ సాధారణ స్థితికి చేరుకున్న నేపథ్యంలో ఈ ఫలితాలు విద్యార్థుల నిజమైన ప్రతిభను ప్రతిబింబిస్తాయని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఫలితాల విడుదల అనంతరం రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు సంబంధించిన ప్రకటనను కూడా పరీక్షల విభాగం విడుదల చేయనుంది. మార్కులపై అనుమానం ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. అదేవిధంగా సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను కూడా త్వరలో ప్రకటించే అవకాశముంది. మొత్తంగా చూస్తే, ఈసారి పదో తరగతి ఫలితాల విడుదల ప్రక్రియను సమయానికి ముందుగానే పూర్తి చేయడం పరీక్షల విభాగం సమర్థతకు నిదర్శనంగా నిలిచింది. ఇక ఫలితాలపై విద్యార్థుల భవిష్యత్ విద్యా మార్గం ఆధారపడనుండడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ వాతావరణం నెలకొంది.

# ఆర్థిక వ్యవస్థకు గిరిజన కళలు, వృత్తుల బలమైన ఊతం

మణిపూర్‌లోని ఉఖ్రుల్ జిల్లాకు చెందిన లాంగ్‌పి గ్రామ వాసి వర్షాంగ్ ఖైయార్... తన గ్రామంలో లభించే బంకమట్టి, సర్పెంటినైట్ రాళ్లతో కుండలు, పాత్రలను తయారు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. స్థానిక తంగ్‌ఖుల్ నాగా గిరిజనులు 'పాంతోయిబి' దేవత ఆశీస్సులు పొందినదిగా భావించే ఈ సంప్రదాయ కళ నేడు వారి ఆదాయానికి ప్రధాన వనరుగా మారింది. అంతేకాకుండా ఈ కళ వల్ల ఈ చిన్న గ్రామానికి ప్రపంచ పటంలో స్థానం దక్కింది. అదేవిధంగా తమిళనాడు ఉదగమండలం జిల్లాలోని పాగల్‌కోడ్ మాంధ్ అనే చిన్న గ్రామానికి చెందిన నార్తీ కుట్టన్... నీలగిరి అడవుల్లో నివసించే తోడా గిరిజనుల సంప్రదాయ కళ అయిన అల్లికల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. భౌగోళిక గుర్తింపు పొందిన ఈ కళ ప్రకృతి, సామాజిక బంధాన్ని తెలియజేస్తోంది. దీనిని టేబుల్ మ్యాట్‌లు, రన్నర్లు, జాకెట్లు వంటి వస్తువులపై అందంగా తీర్చిదిద్ది నేటి ఆధునిక కాలానికి తగినట్లుగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఖైయార్, కుట్టన్ ఇద్దరూ సంప్రదాయ గిరిజన కళారూపాలను ఉన్నతస్థాయిలో ప్రదర్శిస్తూ ఏటా సుమారు రూ. 6 నుంచి 8 లక్షల వరకు సంపాదిస్తున్నారు.

చాలా కాలంగా గిరిజన జీవనోపాధి జ్ఞానం, సంప్రదాయ పద్ధతులపై ఆధారపడి ఉన్నాయి. వీరిలో సృజనాత్మకత అనేది చేతిపనులు, సంప్రదాయాలు, వస్త్రాలంకరణ, సంగీతం, నృత్యం, కథాకథనం, భాషల్లో అంతర్లీనంగా ఉంటుంది. ఇవి కేవలం ఉత్పత్తులు లేదా సేవలు మాత్రమే కాదు... తరతరాలుగా అందుతున్న జ్ఞానానికి సంబంధించిన సజీవ వారసత్వం. గిరిజన సమాజాల వద్ద ఉన్న సృజనాత్మక సంపదకు గణనీయమైన ఆర్థిక విలువ ఉంది. ఈ సంప్రదాయాలకు భంగం కలగకుండా సుస్థిరమైన పద్ధతిలో వీటిని వినియోగించుకుంటే అది 'ఆరెంజ్ ఎకానమీ'కి ఊతమివ్వడమే కాకుండా... వారి జీవన వ్యవస్థలోనే ఆదాయాన్ని పెంచే కార్యకలాపాలను సృష్టించగలదు.

సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను సూచించడానికి 'ఆరెంజ్ ఎకానమీ' అనే దానిని విస్తృతంగా ఉపయోగిస్తారు. యూఎన్‌సీటీఏడీ (యూఎన్ ట్రేడ్ అండ్ డెవలప్మెంట్) అంచనాల ప్రకారం దీని విలువ 2 ట్రిలియన్ డాలర్ల నుంచి 2.25 ట్రిలియన్ డాలర్ల మధ్య ఉంది. దీనికి ప్రపంచ జీడీపీలో సుమారు 3.1 శాతం వాటా ఉంది. భారత్‌లో చేనేత, హస్తకళల రంగానికి సంబంధించి సమగ్రమైన గణాంకాలు అందుబాటులో ఉన్నప్పటికీ గిరిజన కళలు, వారి జీవనోపాధికి సంబంధించిన గణాంకాల్లో స్పష్టత తక్కువగా ఉంది. అయితే దీనికి సంబంధించిన వ్యూహాత్మక అర్థం మాత్రం స్పష్టంగా ఉంది. ప్రామాణికత, రవాణా, నాణ్యత ప్రమాణాలు అందుబాటులో ఉంటే ప్రపంచవ్యాప్తంగా సృజనాత్మక వస్తువులకు ఉన్న డిమాండ్‌ను నేరుగా అందుకోగల అతికొద్ది గ్రామీణ జీవనోపాధులలో గిరిజన కళలు, చేతిపనులు ఒకటి.

భారతదేశంలోని షెడ్యూల్డ్ తెగల జనాభా సుమారు 104 మిలియన్లు అని అంచనా. ఇది దేశ జనాభాలో సుమారు 8.6 శాతానికి సమానం. సుమారు 700 విభిన్న గిరిజన తెగలు అడవులు, కొండలు, మైదానాలు, సరిహద్దు ప్రాంతాల వంటి వివిధ భౌగోళిక మండలాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ వైవిధ్యానికి ఆర్థిక వ్యవస్థతో ప్రత్యక్ష సంబంధం ఉంది. ఇది భౌగోళిక పరిస్థితులను బట్టి చేతిపనుల ప్రత్యేకతను నిర్ణయిస్తుంది. ఉదాహరణకు అటవీ ప్రాంతాల్లో వెదురు, కేన్ సంప్రదాయం... ఖనిజాలు లభించే ప్రాంతాల్లో లోహ, మట్టి వస్తువులు... నేత ప్రాంతాల్లో వస్త్ర సంప్రదాయం కనిపిస్తుంది. దీని ఫలితంగా భారత్‌లోని గిరిజన ప్రాంతాలు ఒకే 'గిరిజన చేతిపనుల రంగం'గా కాకుండా 'బహుళ ఆర్థిక వ్యవస్థల' వాస్తవికతను కలిగి ఉన్నాయి. అందువల్ల విధాన రూపకల్పన అనేది ప్రాంతాల వారీగా భిన్నంగా ఉండాలి తప్ప 'అన్నింటికీ ఒకటే పథకం' అనేలా ఉండకూడదు. అంతేకాకుండా ముడి పదార్థాల పరిమితులు, డిజైన్ నాణ్యత సమస్యలు, మార్కెట్ అనుసంధానాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రస్తుతం గిరిజన కళ, చేతిపనుల జీవనోపాధి వ్యవస్థ వివిధ మంత్రిత్వ శాఖలు, సంస్థల పరిధిలో ఉంది. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీనికి ప్రధాన కేంద్రంగా ఉంటూ వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి కృషి చేస్తోంది. ఇది 'ట్రైఫెడ్' (ట్రైబల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ద్వారా మార్కెట్ అనుసంధానతను కల్పిస్తోంది. ఇది కీలక మార్కెట్ ఆపరేటర్‌గా పనిచేస్తోంది. ట్రైఫెడ్ 'వన ధన్ వికాస్ కేంద్రాలకు' (వీడీవీకే) మద్దతునిస్తోంది. ఇవి సేకరణ, విలువ జోడింపు కోసం పనిచేసే క్షేత్రస్థాయి కేంద్రాలు. అలాగే ఉత్పత్తిదారులను కొనుగోలుదారులు, సంస్థాగత భాగస్వాములతో అనుసంధానించడానికి 'ట్రైబ్స్ ఇండియా' విక్రయకేంద్రాలు, 'ఆది మహోత్సవాలు లేదా హాట్స్' ద్వారా రిటైల్ మార్కెటింగ్‌ను నిర్వహిస్తోంది. జౌళి మంత్రిత్వ శాఖ 'జాతీయ చేనేత అభివృద్ధి పథకం' (ఎన్‌హెచ్‌డీపీ) ద్వారా చేతిపనులను ప్రోత్సహిస్తోంది. అలాగే 'సమగ్ర చేనేత, హస్తకళల క్లస్టర్ అభివృద్ధి పథకాలు' (సీహెచ్‌సీడీఎస్ కాంప్రహెన్సివ్ హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్స్ క్లస్టర్ డెవలప్‌మెంట్ స్కీమ్స్) ద్వారా క్లస్టర్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయటంతో పాటు కళాకారుల డేటాబేస్‌ను నిర్వహిస్తోంది. ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ 'స్కీమ్ ఆఫ్ ఫండ్ ఫర్ రీజెనరేషన్ ఆఫ్ ట్రెడిషనల్ ఇండస్ట్రీస్' (ఎస్ఎఫ్‌యూఆర్‌టీఐ) ద్వారా క్లస్టర్ల పునరుజ్జీవనానికి, మార్కెట్ సామర్థ్యానికి మద్దతునిస్తోంది. ఇది సరఫరా ఆధారిత నమూనాల నుంచి మార్కెట్ ఆధారిత నమూనాలకు మారటంతో పాటు ఈకామర్స్‌ను ఒక మార్గంగా ప్రోత్సహిస్తోంది.

గ్రామీణ జీవనోపాధి విలువ గొలుసు బలహీనంగా ఉండటం, కళాకారులకు మార్కెట్లతో ప్రత్యక్ష సంబంధం లేకపోవడం, మధ్యవర్తులపై అధికంగా ఆధారపడటం వంటి కారణాలతో గ్రామీణ జీవనోపాధి విలువ గొలుసు సవాళ్లను ఎదుర్కొంటోందని అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఈ కారకాలు లాభాలను తగ్గిస్తున్నాయి. అంతేకాకుండా నిల్వ సౌకర్యాలు, సరుకుల సేకరణ సరిగ్గా లేకపోవడం వల్ల భారీ స్థాయిలో ఉత్పత్తి చేయడం కష్టమవుతోంది. కళాకారుల కుటుంబ స్థాయి వరకు పరిశీలిస్తే అక్కడ 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ' కనిపిస్తుంది. కళాకారులు చేతిపనులను అదనపు లేదా తాత్కాలిక ఉపాధిగా భావిస్తున్నారు. వ్యవసాయం కాలాను గుణంగా ఉన్నప్పుడు లేదా కుటుంబ అవసరాలను తీర్చడానికి సరిపోని సందర్భాల్లో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితిలో రుణం పొందే సామర్థ్యం తక్కువగా ఉండటం, సంస్థాగత అభివృద్ధి లోపించడం, మార్కెటింగ్ అనుసంధానత లేకపోవడం, వ్యాపారులపై ఆధారపడటం వల్ల ఆదాయం అస్థిరంగా మారుతోంది.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద ప్రస్తుతం ఉన్న మూడు నమూనాలు బలమైన అనుసంధాన మార్గాలను అందిస్తున్నాయి. వీడీవీకేల వంటి ఉత్పత్తిదారుల సముదాయాలు ఉమ్మడి మౌలిక సదుపాయాలు, సరుకుల సేకరణను అందిస్తాయి. కొనుగోలుదారులతో అనుసంధానం కోసం 'ట్రైబ్స్ ఇండియా' స్టోర్లు... క్లస్టర్ల అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి కోసం రాష్ట్ర స్థాయి సహకార సంస్థలు పనిచేస్తున్నాయి. ఉదాహరణకు ఒడిశాలో 150 వీడీవీకేలు పని చేస్తున్నాయి. ఇవి మొత్తంగా రూ. 2,459.91 లక్షల విక్రయాలను సాధించటంతో పాటు సుమారు 40,000 మంది గిరిజన ఉత్పత్తిదారులను అనుసంధానించాయి. అత్యున్నత స్థాయి సహకార సంస్థ అయిన ట్రైబల్ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ కార్పొరేషన్... గిరిజన ఉత్పత్తిదారులు తయారు చేసే అటవీ, అటవీయేతర వస్తువుల మార్కెటింగ్, బ్రాండింగ్‌ను పర్యవేక్షిస్తుంది.

ఇది భారతదేశానికి సంబంధించిన ఒక కీలకమైన వ్యూహాత్మక ప్రాధాన్యతలను ప్రధానంగా తెలియజేస్తోంది. ఆరెంజ్ ఎకానమీలో భాగమైన గిరిజన కళ, చేతిపనుల విషయంలో రంగాల వారీ గణాంకాలు, అమలు చేయగల ప్రమాణాలు నైతిక వాణిజ్య మౌలిక సదుపాయాలు... మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించేందుకు ఉత్పత్తిదారుల యాజమాన్యంలోని బలమైన పంపిణీ వ్యవస్థ అవసరం. స్వల్పకాలికంగా 'భారత్ ట్రైబ్స్ ఫెస్ట్' వంటి పండుగలను సేకరణ మార్గాలుగా చూడాలి. ఉత్పత్తుల జాబితాను ప్రమాణీకరించడం, డిజిటలైజ్ చేయడం... నేషనల్ ఎస్టీ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, పీఎం విశ్వకర్మ వంటి పథకాల ద్వారా రుణ సహాయాన్ని కొనుగోలుదారుల ఆర్డర్లతో అనుసంధానించాలి. ఏదేమైనా దీర్ఘకాలంలో గిరిజన సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ కోసం ఒక 'శాటిలైట్ అకౌంట్'ను రూపొందించడం, ఎగుమతి స్థాయి ప్రమాణాలు బ్రాండ్ ఆర్కిటెక్చర్‌ను నిర్మించడం, గిరిజన కళల కోసం భారత్‌కు తగిన 'నైతిక వాణిజ్య కోడ్'ను రూపొందించడం గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఈ చర్యల ద్వారా గిరిజన ఆరెంజ్ ఎకానమీ మారుమూల ప్రాంతాల నుంచి ఎదిగి 'వికసిత్ భారత్ 2047' దిశగా సాగుతున్న ప్రయాణంలో భాగమవుతుంది.



శ్రీమతి రంజనా చోప్రా

(రచయిత: కార్యదర్శి, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ)

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలి..

- రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి..
- తాగునీటి సమస్య రావద్దు..
- ముందస్తు చర్యలు తీసుకోవాలి..
- గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యం..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సైదాపూర్ వెలుతురు ఏప్రిల్ 28:**





గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలనీ, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి అధికారులు ఆదేశించారు. మంగళవారం వరిధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వివిధ అంశాలపై కరీంనగర్ జిల్లా సైదాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా, మండల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు జిల్లా మండల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్ తో పాటు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఇందుకు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే పేమెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలన్నారు. మొదటి విడత లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పూర్తయిన ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి మంజూరైన వివిధ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. పైపులైన్ పనులు ట్యాంక్ మరమ్మత్తులు లీకేజీలు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఏమైనా మరమ్మత్తులు అవసరం ఉంటే నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠ భాగంగా చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెరిగేలా చూడాలన్నారు. విద్య వైద్యము మహిళ సంక్షేమం విద్యుత్తు వ్యవసాయము తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుకున్నామని కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించేలా చూస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటికి సంబంధించిన పనులు పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతానికి అధికారులు అంతా ప్రత్యేకంగా కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులంతా సమన్వయంతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కరీంనగర్ జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, డీఆర్డీవో శ్రీధర్, డీఎస్ఓ నర్సింగరావు సివిల్ సప్లై డిఎం రజనీకాంత్ డిపిఓ జగదీశ్వర్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో యాదగిరి పలువురు జిల్లా అధికారులు మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సేవాదళ్ కాంగ్రెస్ కు కీలక విభాగం

- స్వాతంత్ర్య కాలం నుంచి కొనసాగుతోంది
- - దేశంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా?
- - నరేంద్రమోదీ నియంతలా పాలిస్తున్నారు
- - పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**



నాంపల్లిలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమర్థ శిక్షణ శిబిరం కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆయన, అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే సేవాదళ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీకి ఇది కీలక భాగమని తెలిపారు. కేంద్ర స్థాయిలో కూడా సేవాదళ్ బలమైన నిర్మాణంతో పనిచేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం విధానాలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తూ, సంస్థలను నిర్వీర్యం చేసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్యలు జరుగుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్, పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ప్రస్తుతం వివిధ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారని అన్నారు. బీఆర్ఎస్‌ను గతంలో ఆదరించిన ప్రజలు ఇప్పుడు దూరమవుతున్నారని పేర్కొన్నారు. పార్టీ అంతర్గత వివాదాలతో కేసీఆర్ కుటుంబం సతమతమవుతోందని వ్యాఖ్యానించారు.

ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, పదవుల కోసం పోటీ పడే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చిన క్రెడిట్ మొత్తం సోనియా గాంధీకే దక్కుతుందని తెలిపారు.

తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన సమయంలో, గత పాలన వల్ల రాష్ట్రం వెనుకబడిందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ శిబిరంలో భాగంగా సేవాదళ్ కార్యకర్తలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# నినాదాల ప్రజాస్వామ్యం నుంచి సమానత్వ ప్రజాస్వామ్యానికి మార్పు ఎప్పుడు?

భారతదేశ ప్రజాస్వామ్యం సమానత్వం, సామాజిక న్యాయం, అవకాశ సమానత్వం అనే మహోన్నత సూత్రాలపై నిర్మితమైందని మనం గర్వంగా చెప్పుకుంటాం. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని నమ్ముతాం. కానీ ఈ సిద్ధాంతాలు వాస్తవ జీవితంలో అన్ని వర్గాలకు సమానంగా అమలవుతున్నాయా అన్న ప్రశ్నను నిజాయితీగా ఎదుర్కొంటే, ముఖ్యంగా ఇతర వెనుకబడిన వర్గాలు (బీసీలు) విషయంలో అసౌకర్యకరమైన సత్యాలు బయటపడతాయి. దేశ జనాభాలో గణనీయమైన శాతం ఉన్న ఈ వర్గం రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో తగిన స్థానం సంపాదించిందా లేదా అనే అంశం కేవలం ఒక వర్గానికి సంబంధించిన సమస్య కాదు; అది ప్రజాస్వామ్య నాణ్యతను కొలిచే ప్రమాణం.

దేశ రాజకీయ వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి, ఆల్ ఇండియా మజ్లిస్‌ఇత్తెహాదుల్ ముస్లిమీన్,అలాగే కమ్యూనిస్టు పార్టీలు - ఇవన్నీ తమ విధానాల్లో సమానత్వం, సామాజిక న్యాయం అనే పదాలను వినిపిస్తూనే ఉంటాయి. అయితే ఆ మాటలు నినాదాలకే పరిమితమవుతున్నాయా, లేక వాస్తవ చర్యల్లోకి మారుతున్నాయా అనే ప్రశ్నకు సమాధానం అంత స్పష్టంగా లేదు. బీసీల ప్రాతినిధ్యం, అధికారంలో వాటా, విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం వంటి కీలక అంశాల్లో ఈ పార్టీల పనితీరును పరిశీలిస్తే, మాటలకూ పనులకూ మధ్య ఉన్న అంతరం బయటపడుతుంది.

స్వాతంత్ర్యం అనంతరం తొలి దశాబ్దాల్లో దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ చరిత్రను పరిశీలిస్తే, బీసీల ప్రాతినిధ్యం ఎంత పరిమితంగా ఉందో స్పష్టమవుతుంది. 1950 నుంచి 2000 వరకు ప్రధానమంత్రులుగా పనిచేసిన నాయకుల్లో ఒక్కరూ బీసీ వర్గానికి చెందినవారు కాకపోవడం ఒక ప్రతీకాత్మక ఉదాహరణగా నిలుస్తుంది. ఇది యాదృచ్ఛికం కాదు, వ్యవస్థలో ఉన్న నిర్మాణాత్మక అసమానతకు ఇది సూచిక. పార్టీలో కీలక నిర్ణయాధికార స్థానాలు, మంత్రివర్గ పదవులు, అభ్యర్థుల ఎంపిక వంటి అంశాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం లభించలేదు. వారు ఓటర్లుగా కీలక పాత్ర పోషించినప్పటికీ, నాయకత్వ స్థాయికి ఎదగడానికి అవకాశాలు పరిమితంగా మిగిలిపోయాయి. టికెట్ల పంపిణీ విధానాన్ని పరిశీలించినా ఇదే ధోరణి కనిపిస్తుంది. బీసీలకు టికెట్లు ఇచ్చినా, అవి గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్న నియోజకవర్గాల్లోనే ఇచ్చిన సందర్భాలు అనేకం. మంత్రివర్గాల్లో కీలక శాఖలు అప్పగించడంలో కూడా బీసీలకు ప్రాధాన్యం తక్కువగా ఉండేది. పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపికలో బీసీల పాత్ర దాదాపుగా కనిపించకపోవడం ప్రజాస్వామ్య సూత్రాలపట్ల ఉన్న విరుద్ధతను సూచిస్తుంది. ఇది కేవలం ఒక పార్టీ వైఫల్యం మాత్రమే కాదు, అది వ్యవస్థపరమైన లోపానికి ప్రతిబింబం.

ఇక బీజేపీ విషయానికి వస్తే, హిందూత్వ భావజాలంతో ముందుకు సాగుతున్న ఈ పార్టీ కూడా బీసీల ప్రాతినిధ్యం విషయంలో విమర్శల నుంచి తప్పించుకోలేకపోతుంది. ఎన్నికల సమయంలో బీసీ సంక్షేమం గురించి హామీలు ఇవ్వడం, వారిని ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకోవడం సాధారణంగా కనిపిస్తుంది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో స్పష్టత లేకపోవడం గమనించదగ్గ విషయం. కేంద్ర మంత్రివర్గంలోనూ, రాష్ట్ర ప్రభుత్వాల్లోనూ బీసీలకు కీలక స్థానాలు తక్కువగా లభించాయి. కొన్ని పదవులు ఇచ్చినా, అవి నిర్ణయాధికారాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉండకపోవడం వల్ల వారి పాత్ర పరిమితమవుతోంది.

దేశవ్యాప్తంగా బీజేపీ పాలిత రాష్ట్రాలను పరిశీలిస్తే, ముఖ్యమంత్రి స్థాయిలో బీసీ నాయకుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఇది వ్యక్తిగత నాయకుల సామర్థ్యానికి సంబంధించిన విషయం కాదు, వ్యవస్థలో ఉన్న పరిమితులకు ఇది సంకేతం. బీసీ మోర్చా వంటి సంస్థలు ఏర్పాటు చేసినా, అవి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించే విధంగా పని చేయడం లేదు అనే విమర్శలు ఉన్నాయి. బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాల్లో గణనీయమైన పురోగతి కనిపించకపోవడం ఈ విమర్శలకు బలం చేకూరుస్తోంది.



తెలంగాణలో భారత రాష్ట్ర సమితి పార్టీ పదేళ్ల పాలనలో కూడా బీసీల ప్రాతినిధ్యం ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనించాల్సిన అంశం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలులో వెనుకబడటం, ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లలో తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం, నామినేటెడ్ పదవుల్లో కూడా పరిమిత అవకాశాలు కల్పించడం, ఇవన్నీ బీసీ వర్గాల్లో అసంతృప్తిని పెంచాయి. కార్పొరేషన్లు, బోర్డులు, కమిటీలు వంటి సంస్థల్లో కూడా బీసీలకు ప్రాధాన్యం తక్కువగా ఉండటం వల్ల, అధికారంలో వారి వాటా కేవలం ప్రతీకాత్మకంగా మిగిలిపోయింది.

మరోవైపు ఎం.ఐ.ఎం.పార్టీ ముస్లింలకు ప్రతినిధిగా నిలుస్తున్నట్లు చెప్పుకున్నప్పటికీ, ముస్లిం బీసీల ప్రాతినిధ్యం విషయంలో విమర్శలు ఎదుర్కొంటోంది. ముస్లింలలోని అంతర్గత సామాజిక విభజనలను గుర్తించకుండా, నాయకత్వంలో పరిమిత వర్గాలకు మాత్రమే అవకాశాలు ఇవ్వడం వల్ల ముస్లిం బీసీలు రాజకీయంగా వెనుకబడిపోయారు. వారి ప్రత్యేక సమస్యలు రాజకీయ చర్చల్లో ప్రాధాన్యం పొందకపోవడం ఆందోళనకర విషయం.

కమ్యూనిస్టు పార్టీలు సిద్ధాంతపరంగా సమానత్వాన్ని, కులవాద వ్యతిరేకతను ప్రచారం చేసినప్పటికీ, ప్రాక్టికల్ రాజకీయాల్లో బీసీలను నాయకత్వ స్థాయికి తీసుకురావడంలో విఫలమయ్యాయి. ఉద్యమాల్లో బీసీల పాత్ర విశేషమైనదే అయినప్పటికీ, ఆ నాయకత్వాన్ని పాలనలోకి మార్చడంలో చురుకుదనం కనిపించలేదు. ఇది సిద్ధాంతాలకూ ఆచరణకూ మధ్య ఉన్న అంతరాన్ని చూపిస్తుంది.

ఈ మొత్తం పరిస్థితిని సమీక్షిస్తే, ఒక సాధారణ ధోరణి స్పష్టమవుతుంది, బీసీలను ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకోవడం, కానీ అధికారంలో వాటా ఇవ్వడంలో వెనుకడుగు వేయడం. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం, తర్వాత వాటిని మర్చిపోవడం, ఇది అన్ని పార్టీలలో కనిపించే లక్షణంగా మారింది. బీసీ రిజర్వేషన్లు, కుల గణన, విద్యా అవకాశాలు వంటి కీలక అంశాల్లో గణనీయమైన పురోగతి లేకపోవడం దీనికి నిదర్శనం.

కుల గణన అంశం ఈ నేపథ్యంలో అత్యంత ప్రాధాన్యం పొందుతుంది. జనాభా ఆధారంగా విధానాలు రూపొందించాలంటే ఖచ్చితమైన డేటా అవసరం. అయితే ఈ గణనను చేపట్టడంలో రాజకీయ సంకోచం కనిపిస్తోంది. బీసీల అసలు సంఖ్య, వారి పరిస్థితులు బయటపడితే వారు తమ హక్కుల కోసం బలంగా డిమాండ్ చేస్తారనే భయం పాలక వర్గాల్లో ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కానీ డేటా లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదు.

రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 15(4), 16(4), 243 వంటి నిబంధనలు బీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి మార్గం చూపుతున్నాయి. అయినప్పటికీ వాటి అమలు పూర్తిస్థాయిలో జరగడం లేదు. కోర్టులు కూడా రిజర్వేషన్ల విషయంలో డేటా అవసరాన్ని స్పష్టంగా పేర్కొన్నాయి. అయినప్పటికీ కుల గణన లేకుండా విధానాలు రూపొందించడం జరుగుతోంది. ఇది చట్టపరమైన, నైతిక పరమైన సమస్యలను తీసుకొస్తోంది.

ఈ పరిస్థితుల్లో బీసీ వర్గాలు తమ రాజకీయ శక్తిని గుర్తించుకోవాల్సిన అవసరం ఉంది. ఓటు హక్కు కేవలం ఒక హక్కు మాత్రమే కాదు, అది ఒక శక్తి. ఆ శక్తిని సక్రమంగా వినియోగించుకుంటేనే మార్పు సాధ్యమవుతుంది. తమకు న్యాయం చేసే నాయకత్వాన్ని ఎదిగించుకోవాలి. సంఘటితంగా పోరాటం చేయాలి. స్థానిక సంస్థల నుంచి ప్రారంభించి అన్ని స్థాయిల్లో ప్రాతినిధ్యం సాధించాలి.

రాజకీయ విద్య, సామాజిక చైతన్యం, సంఘటిత శక్తి - ఇవే మార్గం. బీసీ యువత రాజకీయాల్లోకి రావాలి. తమ సమస్యలను స్పష్టంగా వ్యక్తపరచాలి. హామీలపై కాకుండా అమలుపై దృష్టి పెట్టాలి. గతంలో మోసం చేసిన పార్టీలను ప్రశ్నించాలి. ప్రజాస్వామ్యంలో మార్పు ప్రజల చేతుల్లోనే ఉంటుంది.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో, ఇది బీసీలకు ఒక కీలక అవకాశం. పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు - ఇవే భవిష్యత్ నాయకత్వానికి పునాది. ఈ స్థాయిలో బలమైన ప్రాతినిధ్యం సాధిస్తేనే పైస్థాయిల్లో ప్రభావం చూపగలుగుతారు. బీసీలు తమ స్వంత అభ్యర్థులను నిలబెట్టి, గెలిపించే స్థాయికి తీసుకెళ్లాలి.

మొత్తానికి, బీసీల సమస్య ఒక వర్గానికి మాత్రమే సంబంధించినది కాదు, అది భారత ప్రజాస్వామ్య నాణ్యతకు సంబంధించినది. సమానత్వం అనే మాట కేవలం నినాదంగా మిగిలిపోకుండా, వాస్తవంగా అమలవ్వాలంటే అన్ని వర్గాలకూ సమాన ప్రాతినిధ్యం అవసరం. బీసీలు చైతన్యంతో ముందుకు వస్తే, తమ హక్కులను సాధించగలరు. అదే సమయంలో రాజకీయ పార్టీలు కూడా మాటలకే పరిమితం కాకుండా, చర్యల్లో సమానత్వాన్ని చూపించాలి.ప్రజాస్వామ్యం బలపడాలంటే, సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం జరిగాలి. ముఖ్యంగా బీసీలకు (Backward Classes) సమాన అవకాశాలు, ప్రాతినిధ్యం, మరియు వనరుల పంపిణీ నిజంగా అమలు కావాలి.

గతంలో అనేకసార్లు హామీలు ఇచ్చారు, కానీ వాటి అమలు విషయంలో లోటుపాట్లు కనిపించాయి. అందుకే ఇప్పుడు ప్రజలలో సందేహం సహజం —— ఈసారి కూడా మాటలకే పరిమితమవుతుందా? లేక నిజంగా మార్పు ప్రారంభమవుతుందా ?నిజమైన మార్పు రావాలంటే:హామీలు కేవలం ప్రకటనలుగా కాకుండా, అమలు చేయగల ప్రణాళికలుగా మారాలి.పాలసీలు పారదర్శకంగా ఉండాలి, బాధ్యత వహించే వ్యవస్థ ఉండాలి బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాలలో స్పష్టమైన ప్రాతినిధ్యం కల్పించాలి.

ఇప్పుడు నిర్ణయం ప్రజల చేతుల్లోనే ఉంది. వారు చైతన్యంతో ప్రశ్నిస్తే, హామీలను గట్టిగా కోరితే, పాలకులు కూడా మార్పు వైపు అడుగులు వేయాల్సి ఉంటుంది.అంతిమంగా, ఈసారి హామీలకే పరిమితమవుతామా, లేక నిజమైన మార్పుకు నాంది పలుకుతామా అనేది ప్రజల అవగాహన, చైతన్యం, మరియు నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

# హై బీపీ మీ ప్రాణాలు తీసే నిశ్శబ్ద హంతకుడు



భారతదేశంలో రక్తపోటు (హై బీపీ) సమస్య ఒక నిశ్శబ్ద మహమ్మారిలా విస్తరిస్తోంది. గణాంకాలను పరిశీలిస్తే, దేశంలో ప్రస్తుతం 22 కోట్లకు పైగా ప్రజలు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. మన దేశంలోని వయోజన జనాభాలో సుమారు 30 శాతం మంది ఈ వ్యాధి బారిన పడటం ఆందోళన కలిగించే విషయం. అన్నిటికంటే భయంకరమైన వాస్తవం ఏమిటంటే, ఈ బాధితుల్లో 70 శాతం మందికి తమ శరీరంలో రక్తపోటు సాధారణ స్థాయి కంటే ఎక్కువగా ఉందన్న విషయమే తెలియదు. అందుకే వైద్యులు దీనిని సైలెంట్ కిల్లర్ (నిశ్శబ్ద హంతకుడు) అని పిలుస్తారు, ఎందుకంటే ఇది ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేదా లక్షణాలు లేకుండానే గుండెపోటు, పక్షవాతం వంటి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది.ఒక మనిషి ప్రతి రోజూ ఉదయాన్నే నిద్రలేస్తాడు, ఉత్సాహంగా ఆఫీసుకో లేదా పొలానికో వెళ్తాడు, స్నేహితులతో నవ్వుతూ ముచ్చటిస్తాడు. అతడికి బాహ్యంగా ఏ అనారోగ్యమూ ఉన్నట్లు అనిపించదు. కనీసం తలనొప్పి రాదు, కళ్ళు తిరగవు, విపరీతమైన అలసట అస్సలే ఉండదు. కానీ, అతడి శరీరపు లోలోపల ఒక అదృశ్య శత్రువు తిష్టవేసి ఉంటుంది. అది అతడి గుండెను, మెదడును, చివరకు మూత్రపిండాలను సైతం నెమ్మదిగా పిప్పి చేస్తూ ఉంటుంది. ఒక శుభోదయాన అకస్మాత్తుగా గుండెపోటు రూపంలోనో లేదా పక్షవాతం రూపంలోనో ఆ శత్రువు విరుచుకుపడుతుంది. అప్పుడే ఆ వ్యక్తికి తెలుస్తుంది, తన శరీరంలో గత కొన్నేళ్లుగా అధిక రక్తపోటు (High BP) అనే మహమ్మారి కాపు కాస్తోందని. ఇదే హైపర్‌టెన్షన్ యొక్క అసలు సిసలు భయంకరమైన వాస్తవం.వైద్య లోకంలో హైపర్‌టెన్షన్‌ను నిశ్శబ్ద హంతకుడు (Silent Killer) అని పిలుస్తారు. దీనికి కారణం లేకపోలేదు. ఇది దశాబ్దాల పాటు ఎటువంటి స్పష్టమైన లక్షణాలు లేకుండానే అవయవాలను లోలోపల దెబ్బతీస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) తాజా లెక్కల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 130 కోట్ల మంది ఈ వ్యాధితో సతమతమవుతున్నారు. మన భారతదేశం విషయానికి వస్తే పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. దేశంలో 22 కోట్లకు పైగా వ్యక్తులకు అధిక రక్తపోటు ఉంది. అయితే ఇందులో విచారకరమైన విషయం ఏమిటంటే, వారిలో 70 శాతానికి పైగా బాధితులకు తమకు ఈ సమస్య ఉందనే స్పృహే లేదు.రక్తపోటు పరీక్ష చేయించుకోవడం అనేది అత్యంత చౌకైన, నొప్పి లేని ప్రక్రియ. కానీ, ఈ చిన్న పరీక్షే మీ నిండు నూరేళ్ల జీవితాన్ని కాపాడగలదు.మన గుండె రక్తాన్ని శరీరమంతా పంపిణీ చేయడానికి కొంత పీడనాన్ని (Pressure) ఉపయోగిస్తుంది. రక్తనాళాల గోడలపై రక్తం ప్రవహిస్తూ కలిగించే ఈ ఒత్తిడినే రక్తపోటు అంటారు. దీనిని రెండు సంఖ్యల ద్వారా కొలుస్తారు.సిస్టోలిక్ గుండె కొట్టుకున్నప్పుడు రక్తనాళాల్లో ఉండే పీడనం.డయాస్టోలిక్ గుండె రెండు కొట్టుకోవడాల మధ్య విశ్రాంతి తీసుకున్నప్పుడు ఉండే పీడనం.

వైద్య ప్రమాణాల ప్రకారం, సాధారణ రక్తపోటు 120/80 mmHg ఉండాలి. ఒకవేళ ఇది 130/80 mmHg దాటితే దానిని అధిక రక్తపోటు సంకేతంగా భావించాలి. అదే 140/90 mmHg కంటే ఎక్కువగా ఉంటే, అది ప్రమాదకర స్థాయి అని అర్థం. అప్పుడు తక్షణమే వైద్య సహాయం తీసుకోవడం తప్పనిసరి.చాలా మందిలో ఒక పెద్ద అపోహ ఉంది.నాకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవు కదా, తలనొప్పి లేదు కదా, మరి నాకెందుకు బీపీ ఉంటుంది? అని. గుర్తుంచుకోండి, హై బీపీ అనేది లక్షణాలు కనిపించే వ్యాధి కాదు. మీకు లక్షణాలు తీవ్రంగా కనిపిస్తున్నాయంటే, అప్పటికే మీ శరీరంలో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని అర్థం.బీపీ చాలా ఎక్కువైనప్పుడు మాత్రమే కొన్ని అరుదైన లక్షణాలు కనిపిస్తాయి,తీవ్రమైన తలనొప్పి, ముఖ్యంగా తల వెనుక భాగంలో భారంగా ఉండటం.ఉదయం నిద్రలేవగానే విపరీతమైన అలసట, తల తిరుగుతున్నట్లు అనిపించడం. ముక్కు నుండి రక్తం కారడం (Nosebleed). ఛాతీలో నొప్పి లేదా కొంచెం నడిచినా ఆయాసం రావడం.చూపు మసకబారడం లేదా వస్తువులు రెండేసిగా కనిపించడం.కాళ్ళు, చేతులు తరచుగా మొద్దుబారడం.హై బీపీ రావడానికి ఒకే ఒక కారణం అని చెప్పలేం, కానీ అనేక జీవనశైలి కారకాలు దీనికి రాజమార్గం వేస్తాయి. వయసు పెరిగే కొద్దీ దీని ముప్పు పెరుగుతుంది. 40 ఏళ్లు దాటిన ప్రతి 10 మందిలో నలుగురికి అధిక రక్తపోటు వచ్చే అవకాశం ఉందని గణాంకాలు చెబుతున్నాయి. ఇక వంశపారంపర్యత కూడా కీలకమే. తల్లిదండ్రులకు బీపీ ఉంటే, పిల్లలకు అది వచ్చే ముప్పు రెండింతలు ఉంటుంది.దురదృష్టవశాత్తు, మన ఆధునిక తెలుగు జీవనశైలి హై బీపీకి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది. మన భోజనంలో పచ్చళ్ళు, ఊరగాయలు, అప్పడాలు, వడియాలు వంటి ఉప్పు అధికంగా ఉండే పదార్థాలకు పెద్దపీట వేస్తాం. ఉప్పు (సోడియం) రక్తపోటును అమాంతం పెంచేస్తుంది. దీనికి తోడు నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ ఒత్తిడి, ట్రాఫిక్ చిక్కులు, ఆర్థిక ఇబ్బందులు మానసిక ఆందోళనను పెంచి రక్తపోటును ప్రభావితం చేస్తున్నాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్ల ముందు గడపడం, సరైన నిద్ర లేకపోవడం వంటివి ముప్పును పెంచుతున్నాయి. ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు అగ్నికి ఆజ్యం పోసినట్లు పని చేస్తాయి. ముఖ్యంగా ఊబకాయం (Overweight) హై బీపీకి ప్రత్యక్ష శత్రువు. మీరు పెరిగే ప్రతి 5 కిలోల అదనపు బరువు, మీ రక్తపోటును 2 నుండి 5 mmHg వరకు పెంచుతుంది.నియంత్రణ లేని అధిక రక్తపోటు మన శరీరంలోని అవయవాలను ఎలా దెబ్బతీస్తుందో తెలుసా? రక్తనాళాలు గట్టిపడి, గుండె కండరాలు బలహీనపడతాయి. దీనివల్ల హార్ట్ అటాక్ లేదా హార్ట్ ఫెయిల్యూర్ రావచ్చు. రక్తనాళాలు చిట్లడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం) వచ్చే ప్రమాదం 4 నుండి 6 రెట్లు పెరుగుతుంది. కిడ్నీల్లోని సున్నితమైన రక్తనాళాలు దెబ్బతిని, అవి వడపోత ప్రక్రియను ఆపేస్తాయి. చివరకు డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి వరకు దారి తీస్తుంది.రెటీనాలోని నరాలు దెబ్బతిని అంధత్వం వచ్చే అవకాశం ఉంటుంది. హై బీపీని నిర్లక్ష్యం చేయడం అంటే ఇంట్లో మంటలు రేగుతుంటే, దానంతట అదే ఆరిపోతుందిలే అని పడుకున్నట్లే.అధిక రక్తపోటును జయించడం అసాధ్యమేమీ కాదు. చాలా సందర్భాల్లో మందులు లేకుండా కేవలం జీవనశైలి మార్పులతోనే దీనిని అదుపులో ఉంచుకోవచ్చు. రోజూ తీసుకునే ఉప్పును 5 గ్రాముల (ఒక టీస్పూన్) కంటే తక్కువకు పరిమితం చేస్తే, రక్తపోటును 57 mmHg వరకు తగ్గించవచ్చు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు చురుగ్గా (Brisk walking) నడవండి. ఇది మీ రక్తపోటును 10 mmHg వరకు తగ్గించగలదు. పొటాషియం అధికంగా ఉండే పాలకూర, టమాటాలు, నారింజ వంటివి ఆహారంలో చేర్చుకోండి. ఇవి సోడియం ప్రభావాన్ని తగ్గిస్తాయి. 40 ఏళ్లు దాటిన వారు ప్రతి 6 నెలలకు ఒకసారి రక్తపోటు పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి. నేడు అన్ని ఫార్మసీలలో, ప్రభుత్వ క్లినిక్‌లలో ఈ పరీక్ష ఉచితంగా లభిస్తోంది. వీలైతే ఇంట్లో ఒక డిజిటల్ బీపీ మానిటర్ ఉంచుకోవడం ఉత్తమం.వైద్య నిపుణులు సిఫారసు చేసే DASH (Dietary Approaches to Stop Hypertension) డైట్ అధిక రక్తపోటుకు ఒక సహజ ఔషధం లాంటిది. ఇందులో తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు ఉన్న పాల ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇస్తారు. ఎర్ర మాంసం (Red Meat), స్వీట్లు, నూనె పదార్థాలను తగ్గిస్తారు. మన తెలుగు వంటల్లో ఆవకాయలు, వేపుళ్ళను తగ్గించి, ఆవిరిపై ఉడికించిన కూరలు, తక్కువ ఉప్పు ఉన్న ఇంటి భోజనాన్ని అలవాటు చేసుకోవడమే ఈ డైట్ యొక్క సారాంశం. చివరగా ఒక్క మాట హై బీపీ అనేది ఒక శిక్ష కాదు, అది మీ శరీరం ఇస్తున్న ఒక హెచ్చరిక. నన్ను జాగ్రత్తగా చూసుకో అని మీ శరీరం మీకు పంపుతున్న సంకేతం అది. దీనిని సకాలంలో గుర్తించి, సరైన ఆహారం, వ్యాయామం, ఒత్తిడి లేని జీవనంతో అదుపులో ఉంచుకుంటే, మీరు సంపూర్ణ ఆరోగ్యంతో, నిండు నూరేళ్లు జీవించవచ్చు. డాక్టర్ సూచించిన మందులను ఎప్పుడూ స్వతంత్రంగా ఆపకండి.మీ రక్తపోటును ఈరోజే పరీక్షించుకోండి. ఎందుకంటే, ఆరోగ్యమే మహాభాగ్యం!గుర్తుంచుకోవలసిన గోల్డెన్ సూత్రాలు అవి .నార్మల్ బీపీ, ఎప్పుడూ 120/80 mmHg కంటే తక్కువ ఉండాలి.రెగ్యులర్ చెకప్ 40 ఏళ్లు దాటితే ప్రతి 6 నెలలకోసారి తప్పనిసరి.రోజుకు కనీసం 30 నిమిషాల వేగవంతమైన నడక. రోజుకు.మందులను డాక్టర్ చెప్పే వరకు క్రమం తప్పకుండా వాడాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా లేదా ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోండి.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# 54 అడుగుల మహా ఆంజనేయుడి ప్రతిష్ఠకు కుషాయిగూడ సిద్ధం





- **నాలుగు రోజులపాటు వైభవంగా మహోత్సవాలు**

కుషాయిగూడ, ఏప్రిల్ 28వెలుతురు:

కుషాయిగూడలో నిర్మిస్తున్న 54 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలకు రంగం సిద్ధమైంది. హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో, కుషాయిగూడ బజరంగ్ దళ్ మరియు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిర్మితమైన ఈ విగ్రహం ప్రస్తుతం తుది దశకు చేరుకుని భక్తుల ఆకర్షణగా నిలుస్తోంది. మే 1న వైశాఖ శుద్ధ పౌర్ణమి, స్వాతి నక్షత్ర సమూహూర్తంలో మహా ప్రతిష్ఠ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు.

ఈ సందర్భంగా మూలవిరాట్ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి, వినాయక విగ్రహాలతో పాటు ఇతర దేవతా మూర్తుల యంత్ర మంత్ర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడనున్నాయి. ప్రతిష్ఠ మహోత్సవాలు నాలుగు రోజులపాటు వైభవంగా కొనసాగనున్నాయి.

ఇప్పటికే మంగళవారం సాయంత్రం దేవతామూర్తుల గ్రామోత్సవ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఏప్రిల్ 29న ఉదయం, సాయంత్రం హోమాలు, దేవతామూర్తుల జలాధివాసం నిర్వహించనుండగా, ఏప్రిల్ 30న ధాన్యాధివాసం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం మే 1న ప్రధాన ప్రతిష్ఠ కార్యక్రమం జరుగనుంది.

ఈ మహోత్సవాలను ప్రముఖ పీఠాధిపతులు మరియు ఆధ్యాత్మిక గురువుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. శ్రీ హంపి వీరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి, శ్రీ యోగానంద సరస్వతి స్వామి (అదిలాబాద్), శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి, శ్రీ చిట్టిపెద్ది రామశర్మ గారి మార్గదర్శకత్వంలో వేదపండితులు యంత్ర మంత్ర ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు.

ఈ విగ్రహ ప్రత్యేకతలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. 54 అడుగుల ఎత్తుతో నిర్మించిన విగ్రహ కిరీటాన్ని రాజస్థాన్‌లోని జైపూర్ నుంచి తెప్పించిన జర్కాన్ రత్నంతో అలంకరించారు. స్వామివారి నేత్రాలను తమిళనాడు నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చి సహజమైన కళ్ల రూపంలో తీర్చిదిద్దారు. హృదయ భాగంలో అయోధ్య బాలరాముని దివ్యమంగళ స్వరూపాన్ని ప్రతిష్ఠించడం విశేషం.

ఆలయ గర్భగుడిలో మూలవిరాట్ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామితో పాటు నవహనుమాన్ మూర్తులను ప్రతిష్ఠించారు. ఆలయ ముఖద్వారం ఇరువైపులా శివపార్వతులు, లక్ష్మీనారాయణ మూర్తులను అద్భుత శిల్పకళతో నిర్మించారు.

ఈ కార్యక్రమాల విజయవంతానికి హనుమాన్ విగ్రహ నిర్మాణ సమితి సభ్యులు, బజరంగ్ దళ్ కార్యకర్తలు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారు. నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నాలుగు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఈ వివరాలను మంగళవారం కుషాయిగూడ శివాంజనేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు వెల్లడించారు.

# సంకల్ప యాత్ర 9వ రోజు :గడప గడపకు భారతీయ జనతా పార్టీ

- **కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సేల్ కో కన్వీనర్ గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి**



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 28:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో బతుకమ్మ బండ లో 9వ రోజు గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బిజెపి స్టేట్ మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి చేపట్టిన సంకల్ప యాత్ర లోభాగంగా బీజేపీ జండా ను ఆవిష్కరించి సంకల్ప యాత్రను ప్రారంభించారు, గడపగడపకు బిజెపి కార్యక్రమంలో' భాగంగా ప్రతి ఇంటినీ సందర్శించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజల ఆశీస్సులు,మోదీ పాలనపై వారి నమ్మకం అద్భుతం ఈ కార్యక్రమంలో పి. శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, శివానంద్, శారద, రమాదేవి, శ్రీధర్,మహేష్ ,సాకేత్ ,లక్ష్మణ్, శ్రీనివాస్, నవీన్, బాలకృష్ణ, వేణు, చందు, నగేష్ గురుస్వామి, జగదీష్ గురుస్వామి, భాస్కర్, చిన్న మురళి, మహేందర్ రెడ్డి, రావుల పృథ్వి, కోకకోల శ్రీనివాస్, భరత్ కుమార్, పాలవలస రవి, చరణ్, రామారావు,వెంకటేష్, కార్తీక్, సిద్ధి రాములు, తదితర నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు

# వివేకానంద నగర్ ఆర్కెస్ట్రీట్ లో శుభ్రతా చర్యలు వేగవంతం

- **రెండు రోజులుగా విస్తృత పరిశుభ్రత కార్యక్రమం..**



కూకట్ పల్లి ఏప్రిల్ 28 వెలుతురు:

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్‌లో పరిశుభ్రత చర్యలు వేగవంతమయ్యాయి. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఆదేశాల మేరకు రామకృష్ణ వీధి కాలనీలో గత రెండు రోజులుగా మున్సిపల్ సిబ్బంది విస్తృతంగా శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. కాలనీలో పేరుకుపోయిన చెత్త, మట్టి దిబ్బలు, రాళ్లు తదితరాలను ట్రాక్టర్ల ద్వారా తరలించి, రోడ్లన్నీ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా కాలనీలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సిబ్బంది కృషితో కాలనీలోని ప్రధాన రహదారులపై ఉన్న చెత్తను పూర్తిగా తొలగించారని తెలిపారు. కాలనీవాసులు రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్తలు పాటించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై కాలనీలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తానని, ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి సాధిస్తామని పురేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జవాన్ కుమార్, సూపర్వైజర్ రవీందర్ నాయక్, కమిటీ సభ్యులు శ్రీధర్, జి. ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతల్ సర్కిల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాక సమావేశం

- **పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్.**

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 28:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ సర్కిల్ పరిధిలో గల చింతల్, రంగారెడ్డి నగర్, రోడా మేస్త్రి నగర్, మరియు జగద్గిరిగుట్ట, గిరి నగర్ డివిజన్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం మంగళవారం ఆదర్శ్ నగర్ లోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు ,ఈ సమావేశానికి స్థానిక మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలో ముఖ్యమైన రేషన్ కార్డులు, మరియు పేదలకు సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, మరియు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వృద్ధాప్య పెన్షన్ల తో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, అదేవిధంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వాన్ని మరింత బలపరచాలని తెలియజేశారు.అదేవిధంగా రాబోవు గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్ని డివిజన్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు బలంగా పనిచేసే వారికి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం దక్కుతుందని నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. అదే విధంగా పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చిన మిగతా సభ్యులందరూ ఏకతాటిపై వచ్చి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జైరామ్, కృష్ణ గౌడ్, జహంగీర్, మోటి శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకట రమణ, రమేష్ మంజుల్కర్, కాజా బాయ్, షాకీర్, రమణారెడ్డి, మధుసూదన్, బండారి నారాయణ, మల్లం శీను, బలరాం, తోకల శీను, వరమ్మ,శ్రావణ్, పద్మ, లావణ్య, శ్యామల అఖిల్, శ్రీకాంత్ గౌడ్, సలీం, రెహమాన్ ,చోటు, రాకేష్, అరుణ్, చింతల్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూకట్ పల్లిలో వైభవంగా శ్రీ రామాయణ మహా యజ్ఞం..

- **నరసింహ ఇష్టి, మండల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు, మాజీ కార్పొరేటర్ దంపతులు...**



కూకట్ పల్లి ఏప్రిల్ 28 వెలుతురు:

కూకట్ పల్లి నియోజకవర్గంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ గరుడ, హనుమద్ మూర్తుల స్థాపన ప్రయుక్త పాంచాహ్నిక అష్టకుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగుతోంది. యజ్ఞ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నరసింహ ఇష్టి, నారసింహ మండల పూజలను వైభవంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అలాగే మాజీ చైర్మన్ శ్రీనివాసరావు (తులసిరావు) దంపతులతో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు దంపతులు కూడా ఈ కార్యక్రమంలో హాజరై పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన ఈ యజ్ఞంలో భక్తులు భారీగా పాల్గొని దైవ ఆశీర్వాదాలు పొందారు. యజ్ఞం సందర్భంగా ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయాయి. ఈ మహా యజ్ఞం ద్వారా ప్రాంతంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# నిబంధనలు పాటించని పెట్రోల్ బంకులపై చర్యలు తప్పవు



- **తాహాసిల్దార్ వినయ్ సాగర్**

మాడ్గుల ఏప్రిల్ 28 (వెలుతురు):

మండలంలోని పెట్రోల్ బంకు నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తాహాసిల్దార్ వినయ్ సాగర్ హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఉన్న భారత్ పెట్రోల్ బంకును మంగళవారం ఆయన తనిఖీ చేశారు. పెట్రోల్ బంకు నిర్వాహకులు ఎట్టి పరిస్థితులలో నో స్టాక్ బోర్డులు పెట్టకుండా ఇంధనం కొరకు సకాలంలో డీడీ తీసి పెట్రోల్,డీజిల్ వినియోగదారులకు ఎట్టి పరిస్థితిలో ఇబ్బందులు కలగకుండా బంకు నిర్వాహకులు జాగ్రత్త వహించాలని సూచించారు. వినియోగదారులకు బాటిళ్ళలో, పెద్ద బ్యారల్ డ్రమ్ములలో ఎట్టి పరిస్థితులలో వినియోగదారులకు నింపకూడదని బంకు నిర్వాహకులను ఆదేశించారు.అదేవిధంగా పెట్రోల్ బంకులలో ఉన్న రికార్డులను పరిశీలించి వినియోగదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

# భవన నిర్మాణ కార్మికుడికి అండగా బికేఆర్



కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 28:

రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన శివప్రసాద్ కు బి కే ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. వివరాల్లోకెళ్తే... అమలాపురం ప్రాంతానికి చెందిన యు. శివరామ ప్రసాద్ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగి గాయాల పాలయ్యారు. తాపి మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించే శివప్రసాద్ కు బికేఆర్ ఫౌండేషన్ అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తుంది. గాయాల పాలైన శివప్రసాద్ కు సీఎంఆర్ హాస్పిటల్ లో తన బికేఆర్ ఫౌండేషన్ ద్వారా వైద్య చికిత్సలు అందించడం జరుగుతుంది. బికేఆర్ టీం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాధుయాదవ్ మిత్రబృందం వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకోవడం జరిగింది వారిని అధైర్య పడవద్దని మీకు బికేఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం

- **ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డి గారితోనే సాధ్యం రాయపోల్ సర్పంచ్**
- **రాయపోల్ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్త ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 28:



ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్‌ను వీడి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారుమల్ రెడ్డి రంగారెడ్డిగారి నాయకత్వం అభివృద్ధి ప ట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం తో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవు తున్నారు మల్ రెడ్డి వెంటనే మాప్రయాణం అంటూ రాయపోల్ గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని తెలిపారు రాయపోల్ సర్పంచ్ అచ్చన మ మత శ్రీశైలం చేరికతో స్థానికంగా కాంగ్రెస్ మరింత బలోపేతం అయ్యిందని నాయకులు అభిప్రాయపడ్డారు గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న మద్దతు రాబోయేరోజుల్లో నియోజకవ ర్గ రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలుకుతుందని అన్నారు ఈకార్యక్రమంలో స్థానికప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ సేంద్రీయ ఎరువులతో వ్యవసాయం చేయాలి

- **ఈఈఐ డైరెక్టర్ డా. జగన్మోహన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 28:



సేంద్రీయ ఎరువులు వినియోగించడం ద్వారా భూసారం కాపాడడంతో పాటు రైతులకు ఎన్నో రకాల మేలు చేకూరుస్తుందని శాస్త్రవేత్తలు ఈఈఐ డైరెక్టర్ డా.జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో మంగళవారం సహకార బ్యాంకు వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఈఈఐ డైరెక్టర్ డా.జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. జీవన ఎరువుల పీఎస్బీ, అజితోబక్టర్ ప్రాముఖ్యత, సేంద్రీయ ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు. డా. వరప్రసాద్, మార్కెట్ లో డిమాండ్ ఉన్న అనువైన వరి వంగడాలు, తెలంగాణ సోనా, కేఎన్ఎం 118 వరి రకాల గురించి సూచించారు. అభ్యుదయ మహిళా రైతు అన్నపూర్ణ జీవామృతం, నీమాస్త్రం తదితర కషాయాల తయారీ, ఉపయోగించే విధానం తెలియజేశారు. సర్పంచ్ శ్రీవేణి మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు సూచనలు పాటించి, సాగు ఖర్చు తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి విద్యాధరి మాట్లాడుతూ.. రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ జూన్ 2వ తేదీ లోపు చేసుకావాలని సూచించారు. ఏఇఒ శ్రావణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా భూసార పరీక్షలు చేస్తున్నందున, మట్టి పరీక్ష చేయించుకొని సాయిల్ హెల్త్ కార్డ్ పొందాలని రైతులను కోరారు. పలు అంశాలపై రైతులు శేఖర్, అంజిరెడ్డి, వెంకట రెడ్డి, అశోక్, యాదయ, రాంరెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, ఉప్పరిగూడ సర్పంచ్ శ్రీవేణి, కౌన్సిలర్ కె. శంకర్, సెక్రటరీ గణేష్, శాస్త్రవేత్తలు డా. జగన్మోహన్ రెడ్డి, డా. వరప్రసాద్, చిత్తపూర్ గ్రామ మహిళా సేంద్రియ వ్యవసాయ రైతు అన్నపూర్ణ, వ్యవసాయ అధికారి విద్యాధరి, ఎఇఒ శ్రావణ్, సొసైటీ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పరిశీలనలో అధికారుల నిర్లక్ష్యం..

- **బీఎల్ఓలకు కనీస అవగాహన కరువు బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి**





శివరాంపల్లి వెలుతురు 28 ఏప్రిల్, 2026: శివరాంపల్లి మరియు ఉప్పరపల్లి ప్రాంతాల్లో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక పరిశీలన (Special Intensive Revision SIR) కార్యక్రమంలో అనేక లోపాలు ఉన్నాయని, అధికారులు దీనిపై తక్షణమే దృష్టి సారించాలని బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ రోజు ఆయన పార్టీ నాయకులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన ప్రధానాంశాలు**

**• గందరగోళంలో బీఎల్ఓలు:**
2002 నాటి ఓట్ల వివరాలను అడుగుతున్నారని, ఇంటింటి మ్యాపింగ్‌పై బీఎల్ఓలకు (BLOs) సరైన అవగాహన లేదని ఆయన విమర్శించారు.

**• నమోదులో భారీ వ్యత్యాసం:**
ఒక బూత్ పరిధిలో 150 నుండి 250 ఇళ్లు ఉన్నప్పటికీ, కేవలం ఒకట్రెండు ఓట్లు మాత్రమే నమోదు కావడం ఆందోళన కలిగిస్తోందని, దీనివల్ల అర్హులైన ఓటర్లు తమ హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**• యాప్‌పై శిక్షణ లేదు:**
దాదాపు 40-50 శాతం మంది బీఎల్ఓలకు యాప్ వినియోగంపై పరిజ్ఞానం లేదని, వారికి ముందుగా సరైన శిక్షణ ఇవ్వాలని కోరారు.

**• పురోగతిలో వివక్ష:**
పక్క డివిజన్లలో 80-100 శాతం పురోగతి కనిపిస్తుంటే, శివరాంపల్లి, ఉప్పరపల్లిలో మాత్రం ప్రక్రియ నత్తనడకన సాగడంపై అధికారుల తీరును తప్పుబట్టారు. అధికారులు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ, ప్రతి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో నిజమైన ఓటర్ల వివరాలను ధృవీకరించాలి. అసంబద్ధమైన నిబంధనలతో ప్రజలను, సిబ్బందిని ఇబ్బంది పెట్టకూడదు."
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోల్కర్ రెడ్డి, హరి, బాబురావు గోనే, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

- **గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యార పాండు డిమాండ్**

ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 28:



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో పంచాయతీ సిబ్బం దికి బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికయూని యన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు ఈసందర్భం గా జిల్లా కార్యదర్శి గ్యారపాండు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో పం చాయితీ సిబ్బందితో అధికంగా పనులు చేయిస్తున్నారుకానీ వారికి రెండునెలల వేతనాలు అం దించడం లేదని అన్నారు పనులు చేయించినట్లు వారికి వేతనాలు చోరవ తిసుకోవాలని గుర్తు చేశారు అలాగే పంచాయతీ సిబ్బందికి కూడా 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని అన్నారుజీఓ నెం51ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేయాలి పాత కేటగిరీలన్నింటినీ కొన సాగించాలని డిమాండ్ చేశారు కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించా లి అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లన్లు కల్పించాలని కోరారు పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 5లక్షలు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు పం చాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలివేతనాలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఆన్ లైన్ లో నమోదు కాని కార్మికుల పే ర్లను నమోదు చేసి అందరికి వేతనాలు చెల్లించాలని కోరారు పం చాయతీల అవసరాల ప్రాతిపా దికన కార్మికుల సంఖ్యను పెంచాలి కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయిం చాలని అన్నారు అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి మరణించినకార్మికుని దహన సంస్కారాలకురూ 10,000లు కాకుండా రూ 20, 000లు ఇవ్వాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలని కోరారు మరోవైపు కొత్తగా వచ్చిన సర్పంచులు ఆన్ లైన్ పేర్లు లేని కార్మికులను తొలగిస్తామని చెప్పి బెది రింపులకు గురి చేస్తున్నారు కార్మికులపై ఈలాంటిబెదిరింపులకు పాల్పడకుండా చర్యలు తీసుకొని కార్మికుల పేర్లను ఆన్ లైన్ లో ఎక్కించాలని కోరారు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నకార్మికులకు జిల్లా వ్యాప్తంగా రెండు నెలలుగా వేతనాలు అందక అనేక ఇబ్బందుల పాలవుతున్నారని అన్నా రు వీరికి వెంటనే వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోసిఐ టియు జిల్లానాయకులు పోచమోని కృష్ణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూని యన్ జిల్లానాయకులు దూసరి భాస్కర్ రజిత బాలమణి సరిత తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్) ని మర్యాదపూర్వకంగా కలిసిన బొక్క బాల్ రెడ్డి



రాజేందర్ నగర్ వెలుతురు ఏప్రిల్ 28:

కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్) గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బొక్క బాల్ రెడ్డి.
తెలంగాణ మత్స్యకారుల అభివృద్ధి, యువతకు ఉపాధిపై చర్చ భారత ప్రభుత్వ మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ మరియు పంచాయతీ రాజ్ శాఖ కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ (అలియాస్ లాలన్ సింగ్) గారిని బొక్క బాల్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధిపై కీలక చర్చలు జరిపారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు:**

**• మత్స్యకారుల సాధికారత:**
తెలంగాణలో మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారికి ఆధునిక పరికరాలు, శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ మరియు మార్కెటింగ్ సౌకర్యాలపై అవగాహన కల్పించాలని బొక్క బాల్ రెడ్డి గారు మంత్రిగారిని కోరారు.

**• యువతకు ఉపాధి:**
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను మత్స్య రంగం వైపు ఆకర్షించేలా ప్రోత్సాహకాలు అందించాలని, నైపుణ్య శిక్షణ ద్వారా వారికి స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని విన్నవించారు.

**• గ్రామీణాభివృద్ధి:**
మత్స్య రంగం కేవలం ఒక వృత్తిగానే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మార్చే శక్తిగా ఎదగాలని, తద్వారా పల్లెల్లో ఆర్థిక పరిపుష్టి లభిస్తుందని ఈ సందర్భంగా చర్చించారు.
బొక్క బాల్ రెడ్డి వివరించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో మత్స్య రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గోనే శ్రీకాంత్ రెడ్డి బీజేవైఎం రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు పవన్ రాజేంద్రనగర్ బిజెపి జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మృతి చెందిన ఉప ముఖ్యమంత్రి సిపీఆర్ఓ మారబోయిన మధుసూదన్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బీసీ జేఏసీ నాయకులు

- **సిపీఆర్ఓ మారబోయిన మధుసూదన్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బీసీ జేఏసీ నాయకులు**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సీపీఆర్వో మధుసూదన్ మారబోయిన హఠాన్మరణం చెందడం చాలా బాధాకరమని బీసీ జేఏసీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. మంగళ వారం రోజున మిర్యాలగూడలో ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య పూసల సతీష్ గూడూరు భాస్కర్ ఉన్నారు

# ప్లాస్టిక్ రహిత క్యాంపస్ కోసం ఓయూ టెక్నాలజీ కళాశాల 3కే రన్

- **ఉత్సాహంగా పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ విద్యార్థిని విద్యార్థులు**

వెలుతురు సికింద్రాబాద్ ప్రతినిధి (28 ఏప్రిల్):





ఓయూ టెక్నాలజీ కళాశాలలో మూడు రోజుల పాటు ఏప్రిల్ 28,29 మరియు 30వ తేది లలో జరిగే జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియా 2026 కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ కోసం ఎన్. సి . సి.గేట్ నుండి టెక్నాలజీ కళాశాల వరకు 3 కే రన్ ను నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఓయూ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.రమేష్ కుమార్ మరియు టెక్నోస్మానియా కన్వీనర్ ఆచార్య ఎస్.శ్రీను నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ వారు పాల్గొని ప్రసంగించారు. అనంతరం రన్నింగ్ లో విజేతలను ప్రకటించారు. అనంతరం ఎల్లమ్మ ఆలయం వద్ద ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. టెక్నాలజీ కలశాల నుండి ఓయు క్యాంపస్ లో బైక్ ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.రమేష్ కుమార్, టెక్నోస్మానియా కన్వీనర్ ఎస్. శ్రీను నాయక్, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆచార్య బి.రాజం,ఫాకల్టీ కోఆర్డినేటర్ లు డా.బి.పరమేశ్వర్లు, డా. ఎస్. ఐలయ్య,
డా.వి.భాస్కర్, డా.కె.శ్రీనివాస్, డా.పి.అరుణా దేవి, డా.ఎ.పరశురామ్ , డా.టి.జ్యోతి, డా.పి. సునిత, డా.ఎ.కవిత, డా.అర్జున్, డా.ధీరజ్, డా. మోడం రమేష్, డా.సమీ, డా.విజయ్ కాంత్,డా.అజిత్ , స్టూడెంట్ కోఆర్డినేటర్స్ , సి.హెచ్.సాయి కుమార్, ఎస్.లావణ్య, అజిత్, ఎం.సాయి కుమార్, ప్రదీప్, వినూత్న, హర్షిత, ఇతర స్టూడెంట్ కోఆర్డినేటర్ లు , కలశాల అధ్యాపకులు,విద్యార్థులు మరియు ఉద్యోగులు పాల్గొనారు.

# ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను సందర్శించిన డీఈవో లు



మంచాల వెలుతురు ఏప్రిల్ 28:

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నిర్మాణం అవుతున్న తెలంగాణ పబ్లిక్ పాఠశాలను సందర్శించిన అన్ని జిల్లాల్లోని డీఈవో లు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ పాఠశాల కాన్సెప్ట్ ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ఉద్దేశంతో ఆరుట్ల మోడల్ ను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలోరాష్ట్ర విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గారు ఈ తె లంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్ ను ఉద్దేశించి డీఈవోలు అందరికి మార్గనిర్దేశంచేశారు రంగారెడ్డి డీఈవో సుశింధర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల నమోదుశాతం పెరిగిందని అన్నారు 600ఉన్న విద్యార్థులు నేడు 1600లకు పెరిగిందని అన్నారు కార్యక్రమంలో మంచాల మండలం ఎంఈఓ రాందాస్ జిహెచ్ఎం సిద్ధగోని గిరిధర్ గౌడ్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మోహన్ గౌడ్ ఏఎస్ డీ ఎంసీ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పెద్ద కందుకూరులో సమస్యలతో ప్రజలు సతమతం

- **నూతన పాలకవర్గం తీరుపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం విమర్శలు**

యాదగిరిగుట్ట ఏప్రిల్ 28 వెలుతురు



యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, సమస్యలు ఇబ్బందులతో గ్రామ ప్రజలు తీవ్రంగా సతమతం అవుతున్నారని నూతన పంచాయతీ పాలకవర్గం వాటిని తక్షణమే పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం పెద్ద కందుకూరు గ్రామంలోని సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో పారిశుద్ధ సమస్యలు పేర్కొనిపోయి ఉన్నాయని అన్నారు. గ్రామంలో మంచినీటి కొరత ఉందని, ఫిల్టర్ను సరిగ్గా నిర్వహించడం లేదని అన్నారు. గ్రామ ప్రజలు అపరిశుభ్రమైన నీరు తాగుతూ రోగాల బారిన పడుతున్నారని విమర్శించారు. నూతన పంచాయతీ పాలకవర్గం సమస్యల పరిష్కారానికి ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. నూతన పాలకవర్గం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్న గ్రామంలో ఒక్క సమస్య కూడా తీరలేదని, సౌకర్యాలు మెరుగుపడలేదని విమర్శించారు. సరైన పారిశుద్ధ్యం నిర్వహణ లేక మంచినీటి సరఫరా లేక దోమల బారిన పడుతూ అనేకమంది గ్రామంలో అనారోగ్యంతో ఆసుపత్రుల పాలు అవుతున్నారని అన్నారు. గ్రామానికి 12 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనప్పటికీ వాటిని అర్హులకు ఇవ్వలేదని విమర్శించారు. గ్రామంలో ఇంకా 50 మంది ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన పేదవాళ్లు ఉన్నారని వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతన పాలకవర్గం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకోవడం లేదని విమర్శించారు. గతంలో తమ సిపిఎం పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థి రెండుసార్లు గ్రామంలో పాలన చేశారని ఆ సమయంలో ప్రతి సమస్యను నెరవేర్చారు అని అన్నారు. తమ పార్టీ సర్పంచ్ ఉన్న సమయంలో గ్రామంలో ఏ ఒక్క సమస్య ఎక్కడ రానివ్వకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. తమ పార్టీ సర్పంచ్ గ్రామంలో పాలన చేసిన సమయంలో గ్రామంలో పండుగలు నిర్వహించిన సందర్భంలో ఎవరి నుండి ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదని అన్నారు. కానీ ప్రస్తుత పాలకవర్గం గుడి నిర్మాణం పేరుతో భారీ ఎత్తున చందాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరికి వారే చందా బుక్కులు ప్రింట్ చేయించుకొని తిరుగుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. ఈ వ్యవహారంపై పాలకవర్గం వాస్తవాలను, పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. గ్రామంలో తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు . ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు భీమగాని రాములు గౌడ్ , సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు కాల్నే స్వామి , సీనియర్ నాయకులు కాల్నే వెంకటేష్, వార్డు సభ్యులు కాల్నే స్రవంతి రాజు , జాగిల్లాపురం వనజ వెంకటేష్, నీలం శ్రీనివాస్, జోగు శ్రీనివాస్, కాల్నే సిద్ధులు, జమ్మూ సిద్ధులు, కాల్నే స్వామి , గుర్రం రామచందర్ జమ్ము శంకర్ , నమిలే చంద్రయ్య, జాగిల్లపురం వెంకటేష్ , జాగిల్లాపురం బాలకృష్ణ, కోటగిరి స్వామి, వట్టిపల్లి రాజు, నమిలే మణికంఠ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## BRSV నాయకుల ముందస్తు అరెస్టులు



మోత్కూర్, ఏప్రిల్28,(వెలుతురు న్యూస్ ):

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను, ఉస్మానియా యూనివర్సిటీ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ BRSV రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'పోస్ట్ కార్డ్ ఉద్యమం' కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన మోత్కూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శివ, బీఆర్ఎస్వి మోత్కూర్ మండల అధ్యక్షులు పబ్బ ప్రవీణ్,బీఆర్ఎస్వి సోషల్ మీడియా కన్వీనర్ జిట్టా సాయికుమార్ లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్వి నాయకులు మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను విడుదల చేయకుండా మొండిచేయి చూపుతోంది. వేల కోట్ల రూపాయల నిధులు నిలిచిపోవడంతో పేద విద్యార్థులు కాలేజీల్లో సర్టిఫికెట్లు అందక, పైచదువులకు వెళ్లలేక మానసిక వేదనకు గురి అవుతున్నారు.ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు లక్షలాది పోస్ట్ కార్డులు పంపే కార్యక్రమాన్ని చేపడితే.. పోలీసులను అడ్డం పెట్టుకుని అరెస్టులు చేయించడం అనైతికం అని,విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా ఈ ప్రభుత్వం కాలరాస్తోందనివిద్యార్థి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దశదినకర్మకు హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 28:

వెల్లంకి గ్రామానికి చెందిన రావిటి విజయలక్ష్మి ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## కడదాకా కమ్యూనిస్టుగా బ్రతికిన దోమలపల్లి నరసింహ

- **నరసింహ మరణం పార్టీకి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు.**
- **సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి.**

రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 28:





గ్రామం సిరిపురం సిపిఎం నాయకుడికి కడసారి కన్నీటి వీడ్కోలు సిరిపురం గ్రామ సిపిఎం సీనియర్ నాయకుడు మాజీ పాల సంఘం చైర్మన్ దోమలపల్లి నరసింహ మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. దోమలపల్లి నరసింహ అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా అంతిమయాత్రలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ నరసింహ చిన్నతనం నుండి విద్యార్థి,యువజన ఉద్యమంలో కీలక భూమిక పోషించి, గ్రామ ప్రజా పోరాటాల్లో గత కాలం నుండి భాగస్వామ్యంగా ఉంటూ శాఖ సహాయ కార్యదర్శిగా రెండుసార్లు పాల సంఘం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి గ్రామంలో రైతులకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అనేక సేవలందించాడు. నిబద్ధతగా కడదాకా నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడి అనేక ప్రలోభాలకు లొంగకుండా నిక్కచ్చిగా ప్రజల వైపు నిలబడ్డాడని కొనియాడారు. పార్టీ పట్ల ప్రజల పట్ల అమితమైన ప్రేమ కలిగి అందరి నోట్లో నాలుకలాగా ఉంటూ అకాలంగా మరణించడం తన కుటుంబానికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని. దోమలపల్లి నరసింహ ఆశయ సాధన కోసం ముందుకు పోవాలని కుటుంబానికి పార్టీ భవిష్యత్తులో అండగా నిలుస్తుందని అన్నారు. కామ్రేడ్కు కడసారి వీడ్కోలు పలికేందుకు గ్రామాల నుండి అనేకమంది సిపిఎం కార్యకర్తలు రాజకీయాల కతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావడం జరిగింది.ప్రజానాట్యమండలి డప్పు కళాకారులు ఆటపాటలతో వారు చేసిన సేవలు ప్రజలకు గుర్తించే విధంగా పాటలు పాడి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల నాయకులు గాదె నరేందర్, ఆవనగంటి నగేష్, ఎండి రషీద్, మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్,రాపోలు ప్రభాకర్,మాజీ సర్పంచ్ రాపోలు భాస్కర్, నాయకులు కునూరు వెంకటేశం, వెంకటస్వామి, గిరి లింగస్వామి, దాడి మల్లారెడ్డి, కందుల మల్లారెడ్డి, అంబటి సురేందర్ రెడ్డి, మోటె స్వామి, సంగిశెట్టి మహేష్, కునూరు గణేష్, ఏళ్ల సంతోష్ రెడ్డి, అక్బర్, గుంజే సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట మండల ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- **ప్రజలపై పర్యవేక్షణ లేని ప్రభుత్వ యంత్రాంగం**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**

రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 28:



ప్రజా సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా,తహసిల్దార్ కు వినతి. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని,ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి గ్రామాలపై కేంద్రీకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా గ్రామీణ సమస్యల అధ్యయనంలో భాగంగా సిపిఎం పోరుయాత్రలో వచ్చిన ప్రజా సమస్యలను జిల్లా కమిటీ పిలుపు మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యల తీవ్రంగా పేరుకుపోయాయని అధికార యంత్రాంగం అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎండాకాలం తీవ్రత పెరగడంతో బోర్లు అడుగంటి మంచినీటి సమస్య గ్రామాల్లో విలయ తాండవం చేస్తుందని, సమస్య పరిష్కారం దిశగా అధికారులు ముందుకు పోవడం లేదని, నిధులు లేక పారిశుద్ధ్యం పడకేసిందని, ఉపాధి హామీ పనికి వెళ్లిన కూలీలకు ముఖం ఫోటో హాజరు పడకపోవడంతో పొద్దంతా పనిచేసే కూలీ లేకుండా పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఐకెపి కేంద్రాల్లో రైతులు ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటికీ కాంటాలు ప్రారంభం కాకపోవడంతో వడ్ల కొనుగోలు కాక ఆవేదనకు గురవుతున్నారని. రామన్నపేట నుండి అమ్మనబోలు మరియు కక్కిరేణి ప్రధాన రోడ్లు గుంతల మయంగా మారి ప్రయాణాలు నరక కోపంగా మారుతున్న పట్టించుకునే వారే లేరన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా ఆసరా పెన్షన్ లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన పేదలందరికీ రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా రెండవ దశ ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు,రేషన్ కార్డులు అందించాలని గ్రామాలపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్,గాదె నరేందర్ తొలుపునూరి శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్, మేడి ముకుంద, శానగొండ రామచంద్రం ,పల్లె సత్యం, బొల్ల వెంకన్న, బావండ్లపల్లి సత్యం, గుణగంటి మల్లేశం, తాడూరి కృష్ణ, తరిగొప్పుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మార్వో

నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 28:



అంబేద్కర్ కి అవమానం జరిగిన ఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనపై భీమ్ ఆర్మీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నార్కట్ పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటాన్ని సరైన గౌరవంతో ఉంచకపోవడం వివాదానికి కారణమైంది. ఈ విషయంపై భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు స్పందిస్తూ, అంబేద్కర్ గారు దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు కావడంతో ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మార్వో ఎల్ .వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, చిత్రపటాన్ని అల్మారాపై ఉంచడం చిన్న పొరపాటు అయినప్పటికీ, దానికి ఇంకోసారి తప్పు జరగదు అంటూ తెలుపుతున్నట్లు చెప్పారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అజ్మత్ అలీ, ఆర్ఐ తరుణ్, భవాని, అల్లే పరమేష్, పెరమళ్ల రవి, ఎస్కే జానీ, బాజ భాను, శివ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

- పెండింగ్ పనులు వేగవంతం చేయాలి...
- మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం....
- కొత్త పనులకు బడ్జెట్ కేటాయింపు కోరిన ప్రజాప్రతినిధులు.....

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయాలని, అలాగే నూతన అభివృద్ధి కార్యక్రమాలకు తగిన బడ్జెట్ కేటాయించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల బృందం రాష్ట్ర కార్మిక, గనులు, ఉపాధి మరియు శిక్షణ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గారిని కలిసి వినతి పత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, మున్సిపల్ కౌన్సిలర్లు కలిసి పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.
అదేవిధంగా పట్టణంలో కొన్ని అభివృద్ధి పనులు నిధుల కొరత కారణంగా ఆలస్యం అవుతున్నాయని, వాటిని వెంటనే పూర్తి చేయించేందుకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పట్టణ విస్తరణ దృష్ట్యా కొత్త అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి, వాటికి తగిన బడ్జెట్ కేటాయించాలని కోరారు.
మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రతినిధుల వినతిని శ్రద్ధగా ఆలకించి, జహీరాబాద్ అభివృద్ధి అంశంపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.
ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సిములు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్కత్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రప్రస్థ వెంచర్ వద్ద తెల్లవారుజామున ప్రమాదం







- ఇంద్రప్రస్థ వెంచర్ వద్ద తెల్లవారుజామున ప్రమాదం.

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని ఇంద్రప్రస్థ వెంచర్ సమీపంలో మంగళవారం రోజు తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఫిర్యాది చన్న బసప్ప (తండ్రి: సిద్ది రామప్ప)కు చెందిన KA40 A 8911 నంబర్ గల కారు డ్రైవర్ భిన్నయ్య కిరాయికి హైదరాబాద్ నుంచి గుల్బర్గ వైపు ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో జహీరాబాద్ ఇంద్రప్రస్థ వెంచర్ వద్ద ఈ రోజు ఉదయం సుమారు 06:40 గంటల సమయంలో ముందుగా వెళ్తున్న MH 25 P 5647 నంబర్ గల లారీ డ్రైవర్ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఆకస్మికంగా బ్రేక్ వేయడంతో, వెనుక నుంచి వస్తున్న కారు లారీని ఢీకొట్టింది.
ఈ ప్రమాదంలో కార్ డ్రైవర్ భిన్నయ్యతో పాటు కారులో ఉన్న మరో ప్రయాణికుడు తీవ్ర రక్త గాయాలకు గురయ్యారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న జహీరాబాద్ టౌన్ సబ్ఇన్‌స్పెక్టర్ కె. వినయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు.

# మేడే క్రీడోత్సవాలు ఘనంగా ప్రారంభం ... కార్మిక ఐక్యతకు క్రీడల వేదిక



- ఆటల పోటీలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి: సర్పంచ్ సునీత...
- సిఐటియు ఆధ్వర్యంలో 'వర్కర్స్ స్పోర్ట్స్ ' రెండో రోజు ప్రారంభం...


**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**
ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న "వర్కర్స్ స్పోర్ట్స్" క్రీడోత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా రెండో రోజు క్రికెట్ పోటీలను బుచినెల్లి గ్రామ సర్పంచ్ సునీత టాస్ వేయడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ, మేడే సందర్భంగా కార్మికుల కోసం ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు వ్యక్తుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచడమే కాకుండా ఐక్యతను బలోపేతం చేస్తాయని అన్నారు. కార్మికులు ఐక్యంగా ఉండి, పోటీ భావనతో కాకుండా స్నేహభావంతో ఆటల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిఐటియు కేవలం ఉద్యమాలు, పోరాటాలకే పరిమితం కాకుండా కార్మిక ఐక్యత కోసం ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్ మాట్లాడుతూ, మేడే సందర్భంగా విస్తృత స్థాయిలో క్రీడా పోటీలు, వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రీడోత్సవాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మహేంద్ర & మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్స్, CIE, రాక్ వూల్, ఆల్ఫ సంస్థలకు చెందిన సిఐటియు ప్రధాన కార్యదర్శులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి, నారాయణ, రవి, నాయకులు బాలరాజ్, రాజశేఖర్, బాగేశ్వర్, పులేందర్, సాయి గౌడ్, నజీర్, మోహన్, బహోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ విష పుత్రిక నమస్తే తెలంగాణ రాతలు చూస్తుంటే దొంగే.. దొంగ దొంగా అని అరిచినట్టుగా ఉన్నాయి

- ఇందిరాశోభన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**
పదేండ్లు రాష్ట్రాన్ని పాలించి, అడ్డగోలుగా దోచుకున్నది చాలదన్నట్టు పరనిందలతో పార్టీ పత్రికను నింపేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో 2016 నుంచి 2022 వరకూ మెడిసిన్ కొనుగోళ్లలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, మందుల వృథాను ఇదివరకే CAG నివేదిక బట్టబయలు చేసింది.
అయినా, నిస్సిగ్గుగా ఈరోజు నమస్తే తెలంగాణలో ప్రజా ప్రభుత్వంపై నిరాధార, తప్పుడు ఆరోపణలతో మెడిసిన్ కొనిగోలులో 150కోట్ల స్కామ్ అంటూ వార్తలు రాశారు. ఈ తప్పుడు వార్తను ఖండిస్తూ.. 2018 నుంచి నేటి వరకూ జరిగిన మెడిసిన్ కొనుగోళ్లు, వృథాను మెడికల్ కార్పొరేషన్ బయటపెట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 88 కోట్ల విలువైన మెడిసిన్ వృథాగా పోయినట్టు సాక్షాధారాలతో సహా వెల్లడించింది.


Performance Audit Report on Public Health Infrastructure and Management of Health Services in Telangana State


verification of the e-Aushadhi data for the period 2016-22, it was observed that, there ... expired drugs valuing ₹390.26 crore at CMSs and health facilities as detailed below:

Table 4.10 – Expiry of Drugs and Medicines

| No. | Location | Items | ₹ in crore |
|---|---|---|---|
| 1 | CMSs | 3,120 | 44.10 |
| 2 | Health Facilities | 2,31,882 | 346.16 |
| Total | | 2,34,902 | 390.26 |

As per the tender conditions, the Corporation was required to monitor the near expiry drugs so as to ensure that they are returned to the supplier. However, Audit observed that, there was no mechanism for providing alerts about expiry of the drugs in e-Aushadhi application. The Corporation had created the alert only in April 2019. It was also observed that, by the time of creation of alert, drugs to the extent ... had already expired in the CMSs.

కోవిడ్ సమయంలో రెండేళ్లలోనే 53 కోట్ల విలువైన మెడిసిన్ వృథా కాగా, 2023లో మరో 11.78 కోట్ల మందులు వేస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎక్స్‌పైరీ అయింది 9 లక్షల రూపాయల మెడిసిన్ మాత్రమేనని లెక్కలతో సహా కార్పొరేషన్ వెల్లడించింది. బీఆర్ఎస్ దొంగల దోపిడీని నాడు కాగ్ బయటపెట్టగా.. బీఆర్ఎస్ పుత్రిక నమస్తే తెలంగాణ తన ఓనర్ల దోపిడీ వ్యవహారాన్ని నేడు మరోసారి గుర్తు చేసింది. ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకుని, బుద్ధి తెచ్చుకుని ప్రజల పక్షాన నిలిచి ప్రతిపక్షపాత్ర పోషించడం నేర్చుకోవాలి.


Year wise Procured Value and Expired Value

| Financial Year | Procured Value Drugs and Surgical in Crores | Expired Value in Crores | Percen Expired Sur |
|---|---|---|---|
| 2017-2018 | 192.45 | 6.10 | |
| 2018-2019 | 239.55 | 4.92 | |
| 2019-2020 | 266.91 | 8.18 | |
| 2020-2021 | 487.60 | 3.93 | |
| 2021-2022 | 623.06 | 26.06 | |
| 2022-2023 | 556.81 | 27.09 | |
| 2023-2024 | 407.77 | 11.78 | |
| 2024-2025 | 503.74 | 0.09 | |
| 2025-2026 | 435.55 | - | |
| 2026-2027 | 1.83 | - | |
| and Total | 3,715.29 | 88.15 | |

ఇదంతా నాటి ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు టార్గెట్‌గా కేటీఆర్ స్కెచ్ అంటూ సోషల్ మీడియాలో హరీశ్ వర్గం పోస్టులు పెడుతోంది. వాటికి కేటీఆర్ సమాధానం చెప్పాలి.



ఇందిరాశోభన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు

# కక్షసాధింపుతో అరెస్టులు _ _ _ ప్రజాస్వామ్య గొంతుకలపై దాడి

- క్రిశాంక్ పరామర్శలో బీఆర్ఎస్ నేతల ఘాటు విమర్శలు....



జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28: బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆదేశాలపై ఈ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ వద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, బీఆర్ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల అధ్యక్షులు నర్సింలు ఆధ్వర్యంలో గులాబీ జెండాను ఘనంగా ఎగరవేశారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ గడ్డపై అవతరించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన శక్తిగా నిలిచిందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలు, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి లక్ష్యంగా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. "రైతే రాజు" అనే నినాదంతో దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ముందుకు సాగుతోందని చెప్పారు. గతంలో అసాధ్యంగా భావించిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను సుసాధ్యం చేసి తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చిన ఘనత బీఆర్ఎస్‌కే చెందుతుందని నాయకులు అన్నారు. అలాగే, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు యాకూబ్, అబ్దుల్లా, గౌస్ గౌరీ, మజ్జిగ విశ్వేశ్వర్, ప్రవీణ్, జాకీర్, దీపక్, మహిపాల్, పాండు తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు పురుషోత్తం రెడ్డి, దత్తాత్రి, నసీర్, చౌహాన్ రవి కుమార్, అక్బర్, మహమ్మద్ అలీ, ముత్యాల శివకుమార్, శివకుమార్ స్వామి, అఫ్సర్ మొహియుద్దీన్, గణేష్, ఆర్ సుభాష్, చంద్రయ్య, ఇస్సాం, హాశం, నరసింహ రెడ్డి, అలీం తదితరులు హాజరయ్యారు. జహీరాబాద్ మండలానికి చెందిన సర్పంచులు దాసరి మచ్చేందర్ (హోతి బి), చల్లా శ్రీనివాస్ రెడ్డి (అల్గోల్), మోహన్ రాథోడ్ (శేఖపూర్ తాండా), శ్రీనివాస్ (బుచినెల్లి), రాథోడ్ భీమ్ రావు నాయక్ (హుగ్గెల్లి తాండా) తో పాటు మాజీ ఎంపీటీసీ రాములు, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, నవీన్ తేజ, గంట శ్రీనివాస్, విజయ్ రాథోడ్, ప్రసాద్, రాజు, నరేష్, నాగేష్, కమలాకర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఝరాసంఘం మండలానికి చెందిన నాయకులు నరసింహ గౌడ్, వెంకట్ రెడ్డి, నాగన్న, సయ్యద్, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రాజ్, నాగేందర్, శశివర్ధన్ రెడ్డి, రాజు తదితరులు హాజరయ్యారు. మొగుడంపల్లి మండలానికి చెందిన సర్పంచులు నాగిశెట్టి (ఇప్పెపల్లి), సుదర్శన్ రెడ్డి (గుడుపల్లి), మాజి సర్పంచ్ సురేష్, ఈశ్వర్ రెడ్డి, నరసింహ రెడ్డి, చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.
న్యాల్కల్ మండలానికి చెందిన సర్పంచులు ప్రవీణ్ (హద్నూర్), అశోక్ పాటిల్ (ఇబ్రహీంపూర్), మాజి సర్పంచ్ మారుతి, నాగేష్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్వీ నాయకులు ఓంకార్ మడవాళ్, ఫయాజ్, ఇక్బాల్, సుధీర్, ముబీన్, ఇంజిమాం, మోహన్ తదితరులు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు పునాది

- ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 28:**
శ్రీ అభయాంజనేయ స్వామి సహిత జిటేశ్వర కాశి విశ్వనాథ హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో రేణుకుంట ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచార ప్రముక్ తరిగొప్పుల శంకరయ్య జీమాట్లాడుతూ, హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు పునాది లాంటిదన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు



హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల ,ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పని చేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.
సామాజిక సమరసత, సంస్కృతిసాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భంగా మహిళా వక్త శ్రీమతి లెక్కల రమాదేవి , విష్ణు సేవనంద స్వామిజీ మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు దేవా రాజు , సమితి బాధ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్ ,వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మరియు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "దొంగలు, తాగుబోతులపై నిఘా – 19వ వార్డులో సీసీ కెమెరాల డిమాండ్"

- కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిఐ కి వినతి...
- సానుకూలంగా స్పందించిన సిఐ శివలింగం – త్వరలో ఏర్పాటుకు చర్యలు...

జహీరాబాద్ **(వెలుతురు) ఏప్రిల్ 28**:




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని అల్లీపూర్ పరిధిలోని 19వ వార్డులో భద్రతా పరిస్థితులను మెరుగుపర్చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసు అధికారులను ఆశ్రయించారు. ఆ ప్రాంతంలో తరచూ చిల్లర దొంగలు, తాగుబోతులు, గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుండటంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో బాలానగర్ మిషన్ కాంపౌండ్, క్రిస్టియన్ కాలనీ, విద్యుత్ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు ఇంచార్జ్ అరవింద్ మంగళవారం పట్టణ వలయాధికారి (సిఐ) పి. శివలింగం గారికి వినతి పత్రాన్ని సమర్పించారు.
ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకుని కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరగా, వినతి పత్రాన్ని స్వీకరించిన సిఐ శివలింగం సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సంబంధిత ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అరవింద్, సిఐ శివలింగంను శాలువా కప్పి మర్యాదపూర్వకంగా సత్కరించారు.

# పోరండ్లలో దేవాలయానికి బోర్ వేయించిన కేంద్ర-మంత్రి బండి సంజయ్..



**కరీంనగర్ (వెలుతురు) ఏప్రిల్ 28**:
తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో పెద్దగుట్ట శ్రీ వీరబ్రహ్మేంద్ర సమేత లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం అవసరాల కోసం మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు . పోరండ్ల సర్పంచ్ అసోద శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి బోర్ వెల్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలం ఓదేలు వార్డు సభ్యులు గడ్డం రమేష్, పార్నంది అనూష రాజు, కిన్నెర భూమయ్య, అసోద రాజయ్య, బత్తిని రమ్య శ్రీకాంత్, నాంపల్లి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ తొడెంగ కొమురయ్య, బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, నాయకులు కిన్నెర అనిల్ కుమార్, వేల్పుల ఓదేలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ లో కర్మకాండ నిలయాలు

**కరీంనగర్ (వెలుతురు) ఏప్రిల్ 28**:
కరీంనగర్ లో చాలా చోట్ల కిరాయి ఇండ్లలో నివసిస్తున్న కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ఆ వ్యక్తి అంత్యక్రియలు ముగిసే వరకు ఇంటి యజమానులు రానివ్వని దుస్థితి నెలకొంది. అసలే సొంత ఇల్లు లేని పేదలు అప్పటిదాకా లాడ్జీల్లో బస చేసేంత ఆర్థిక స్తోమత ఉండదు. అట్లాగని ఇంట్లోకి వెళ్ల లేరు. కొంత మంది బంధువుల ఇండ్లకు వెళితే... కొంతమంది కర్మకాండ ముగిసే వరకు స్మశాన వాటికల్లో భార్యాపిల్లలతో బతుకు వెళ్లదీయాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి హృదయ విదారక మానవీయ కథనాలు వార్తా పత్రికల్లో నిత్యం వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇకపై కరీంనగర్ లో ఎవరూ ఇలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గానికి సూచించారు. అందులో భాగంగా కరీంనగర్ లో నాలుగు దిక్కుల 4 కర్మకాండ నిలయాలను నిర్మించి అందుబాటులోకి తేవాలని కోరారు. స్మశాన వాటికలకు సమీపంలో ఈ కర్మకాండ నిలయాలను నిర్మిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

# పర్యాటక 'ప్రభ' పెంచుదాం!

- తెలంగాణను మేటి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి
- హైదరాబాద్ లో భారీ స్థాయిలో కార్నివల్ నిర్వహణ
- పర్యాటక కేంద్రాల్లో వీకెండ్ లో సాంస్కృతిక ప్రదర్శనలు
- పర్యాటక ప్రాజెక్ట్ ల అభివృద్ధికి నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ రూపొందించండి
- అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశం
- మంత్రి జూపల్లి అధ్యక్షతన పర్యాటక సలహా కమిటీ

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలను మరింత తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామి పర్యాటక గమ్యస్థానంగా ఎదిగేందుకు అత్యంత అనువైన ప్రాంతమని, ఆ దిశగా పర్యాటక రంగానికి కొత్త కళ తీసుకురావాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మౌలిక వసతుల కల్పన, గమ్యస్థానాల బ్రాండింగ్, విస్తృత ప్రచార కార్యక్రమాలకు సంబంధించి నిర్దిష్ట కాలపరిమితితో కూడిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో నిర్వహించిన పర్యాటక సలహా కమిటీ/ మండలి (Tourism Advisory Committee) సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని వారసత్వ సంపద, సంస్కృతి, అద్భుతమైన కట్టడాలు, ప్రకృతి రమణీయ ప్రదేశాలు, జలవనరులు,, దట్టమైన అడవులు, ఆధ్యాత్మిక కేంద్రాలను సమన్వయం చేస్తూ తెలంగాణను ఒక శక్తివంతమైన పర్యాటక హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు కనీస సౌకర్యాల కల్పనలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని మంత్రి అధికారులకు సూచించారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, తాత్కాలిక వసతి గదులు, టెంట్లు, గ్లాస్ హౌస్‌లతో పాటు రహదారి పక్కన ఉండే విశ్రాంతి సౌకర్యాలను వెంటనే మెరుగుపర్చాలని, కొత్త వాటిని ఏర్పాటు చేయాలన్నారు.

సలహా కమిటీ సమావేశంలో వెల్లడైన ప్రతిపాదనలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని, అమలు ప్రక్రియలో జాప్యం జరగకుండా ఒక నిర్దిష్ట పని లేదా ప్రాజెక్ట్ బాధ్యతను పర్యవేక్షించడానికి నోడల్ అధికారి (Point Person) కి అప్పగించాలని సూచించారు. దేశీ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు నవంబరు లేదా డిసెంబరు మాసాల్లో హైదరాబాద్‌లో భారీ స్థాయిలో కార్నివాల్ నిర్వహణకు అధ్యయనం చేయాలని, సాధ్యమైనంత త్వరగా ప్రతిపాదనలు రూపొందించి, సమర్పించాలని చెప్పారు. ప్రారంభంలో ప్రభుత్వమే దీనిని చేపట్టినా, భవిష్యత్తులో ప్రైవేటు భాగస్వామ్యంతో స్వయం సమృద్ధిగా సాగేలా చూడాలని తెలిపారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ సమన్వయంతో నగర సుందరీకరణలో భాగంగా శిల్పాలు, ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేపింగ్, స్కై వాక్ లు సృజనాత్మక ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని ఉద్బోధించారు.

రాష్ట్రంలోని సోమశిల, వరంగల్, రామప్ప, యాదాద్రి, గోల్కొండ, తారామతి బరాదరి, నాగార్జున సాగర్ వంటి కీలక పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రధాన పర్యాటక కేంద్రాల్లో క్రమం తప్పకుండా వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ... మన రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, వనరులు ఉన్నప్పటికీ, ప్రచారంలో వెనుకబడి ఉన్నామని, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, కెరావెన్ (Caravan) కోసం ఇప్పటికే ప్రతిపాదనలు ఆహ్వానించామని (EOI) చెప్పారు. పెండింగ్ లో ఉన్న హరిత హోటళ్ల నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకోవాలని, వారసత్వ కట్టడాల నిర్వహణ కోసం 'ఆగాఖాన్' మోడల్‌లో ట్రస్టులను ఏర్పాటు చేయాలని సూచించారు.

తెలంగాణను అంతర్జాతీయ స్థాయిలో వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడంతో పాటు మెడికల్, వెల్నెస్, గోల్ఫ్, ఫిలిం, ఎకో టూరిజం కేంద్రంగా ప్రచారం చేయాలని కమిటీ సభ్యులు ఈ సమావేశంలో ప్రతిపాదించారు. ముఖ్యంగా మధ్య ప్రాచ్యం, సెంట్రల్ ఆసియా మార్కెట్లలో విస్తృత మార్కెటింగ్ కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ సభ్యులు నొక్కి చెప్పారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేలా ఇన్వెస్టర్ అవుట్ రీచ్ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రాజెక్టుల అమలులో వేగం పెంచాలని సూచించారు.

తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అద్భుత కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు చైనా, వియత్నాం వంటి దేశాల్లో అధ్యయన పర్యటనలు చేపట్టాలని, జైపూర్ సిటీతో పోటీ పడేలా హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాలను 'వెడ్డింగ్ డెస్టినేషన్స్‌గా తీర్చిదిద్దడం,కేరళ తరహాలో ప్రకృతి ఉత్పత్తులు, సంస్కృతిని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించడం, ఈత, తాటి కల్లు, ఇతర ఉప ఉత్పత్తులను ప్రోత్సహిస్తూనే బ్రాండింగ్ చేయడం, వారసత్వ విధానం (Heritage policy) ఉండాలని, విదేశీయుల కంటే భారతీయులే పర్యాటకానికి ఎక్కువ ఖర్చు చేస్తారు, కాబట్టి స్వదేశీ పర్యాటకంపై దృష్టి పెట్టి తెలంగాణ పర్యాటక ప్రమోషన్, బ్రాండింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రచారానికి నిధులు కేటాయించాలి, మధ్యప్రాచ్యం (Middle East) నుండి పర్యాటకులను ఆకర్షించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ప్రతిపాదించారు. వరంగల్, సోమశిల వంటి ప్రాంతాల్లో ప్రైవేట్ భాగస్వామ్యంతో 3 నుండి 5 స్టార్ హోటళ్లను నిర్మించడం, బమ్మెరలో పోతన స్మృతి వనం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, వరంగల్ హరిత హోటల్ నుంచి రామప్ప వరకు బస్సు సర్వీసులను నడపాలని కమిటీ సభ్యులు సూచించారు.

ఈ సమావేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ గౌతమి, డైరెక్టర్ ఆఫ్ టూరింజం లక్ష్మణ్ రంజిత్ నాయక్, కమిటీ సభ్యులు పాపారావు (ఐఏఎస్), కమలవర్ధన్ రావు (ఐఏఎస్), డాక్టర్ బాలాజీ, జుల్ఫీ, మార్గ పటేల్, రాందేవ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

---

# సీనియర్ జర్నలిస్ట్, డిప్యూటీ సీఎం సిపిఆర్వో మధుసూదన్ భౌతిక కాయానికి నివాళులర్పించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**మిర్యాలగూడ , వెలుతురు ఏప్రిల్ 28:**
నాగర్‌కర్నూల్ జిల్లాలోని దిండి కట్ట ఖరీఫ్ సోమవారం నాడు గుండెపోటుతో హైదరాబాద్ లో ఆకస్మిక మరణం చెందిన సీనియర్ జర్నలిస్ట్,డిప్యూటీ సీఎం సిపిఆర్వో మారబోయిన మధుసూదన్ భౌతిక కాయానికి మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లోని వారి నివాసంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తీవ్ర శోక సంద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి,మనోధైర్యం చెప్పారు. సుదీర్ఘ కాలంగా మధుసూదన్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని మంత్రి తీవ్ర భావోద్వగానికి గురయ్యారు.





సీనియర్ జర్నలిస్టుగా,ప్రజా సంబంధాల అధికారిగా పూర్తి నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి అని,ఆయన మరణం వ్యక్తిగతంగా తనను కలిచి వేసిందని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మధుసూదన్ గారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చి,తక్షణ సాయం కింద 5లక్షలు అందజేశారు. మంత్రి వెంట నివాళులు అర్పించిన వారిలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం,స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, టి సాట్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి పలువురు సీనియర్ జర్నలిస్టులు,స్థానిక నాయకులు ఉన్నారు.

---

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో అందుబాటులోకి పెట్రోల్, డీజిల్

**ఖమ్మం వెలుతురు ఏప్రిల్ 28:**

ఖమ్మం జిల్లాలో గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటం తో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం 150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన




చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

పెట్రోల్ డీజిల్ కొరతపై చొరవ చూపాలని తాము కోరిన వెంటనే ఆయా కంపెనీల ఉన్నతాధికారులతో మాట్లాడి కేవలం 24 గంటల్లోనే సమస్యను పరిష్కరింపజేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర ప్రగడ రంగనాథ్, ప్రధాన కార్యదర్శి కూరపాటి మంజుల కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా మెరుగుపడినందున.. అన్ని బంకులు ఎప్పటిలాగానే యధావిధిగా వినియోగదారుల కు తమ సేవలందిస్తాయని పేర్కొన్నారు.

---

# హైదరాబాద్‌లో పెట్రోల్ కష్టాలు, వాహనాల బారులు

- నగరాన్ని వేధిస్తున్న పెట్రోల్, డీజిల్ కొరత
- ముఖ్యంగా డీజిల్ అందుబాటులో లేక వాహనదారుల ఆందోళన
- పలు బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనం
- ఇంధనం కోసం వాహనదారుల పరుగులు
- సైబరాబాద్ పోలీస్ బంకు వద్ద భారీ రద్దీ

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**

హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా డీజిల్ అందుబాటులో లేకపోవడం వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తోంది. నగరంలోని పలు పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపించడంతో ప్రజలు ఇంధనం కోసం ఆందోళనతో పరుగులు పెడుతున్నారు. రోజువారీ ప్రయాణాలకు ఆధారపడే కార్లు, ఆటోలు, ట్రక్కులు, బస్సులు వంటి వాహనాలు ఇంధనం కోసం గంటల తరబడి క్యూలో




నిలబడాల్సి వస్తోంది.

నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా కనిపిస్తోంది. ముఖ్యంగా సైబరాబాద్ పరిధిలోని పోలీస్ పెట్రోల్ బంకు వద్ద పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. అక్కడ ఇంధనం అందుబాటులో ఉందనే సమాచారం తెలుసుకున్న వాహనదారులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. దీంతో బంకు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దాదాపు 2 కిలోమీటర్ల మేర కార్లు, బైకులు బారులు తీరడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.

ఈ క్యూలలో నిలబడి ఉన్న వాహనదారులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి వేచి చూసినా తమ వంతు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. కొందరు వాహనదారులు తమ పనులు వదిలి ఇంధనం కోసం క్యూలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంధన కొరత ప్రభావం వ్యక్తిగత వాహనదారులకే కాకుండా రవాణా రంగంపై కూడా తీవ్రంగా పడుతోంది. ముఖ్యంగా డీజిల్‌పై ఆధారపడే ట్రక్కులు, లారీలు, ఆర్టీసీ బస్సులు, సరుకు రవాణా వాహనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో సరుకు రవాణా ఆలస్యమవుతోంది. వ్యాపార రంగంపై కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

పెట్రోల్ బంకు యజమానులు కూడా సరఫరా లోపం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా తగ్గడం వల్ల నిల్వలు త్వరగా ఖాళీ అవుతున్నాయని చెబుతున్నారు. కొన్ని బంకులు రోజులో కొన్ని గంటలపాటు మాత్రమే ఇంధనం అందిస్తున్న పరిస్థితి ఉంది.

ఇంధన కొరతకు గల అసలు కారణాలపై ఇంకా స్పష్టత రాలేదు. సరఫరా అంతరాయం, రవాణా సమస్యలు, డిమాండ్ పెరగడం వంటి అంశాలు కారణమై ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. అయితే అధికారికంగా ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాకపోవడం వాహనదారుల్లో మరింత ఆందోళనకు దారితీస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంధన సరఫరా పరిస్థితిని సమీక్షించి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు. లేకపోతే నగర జీవనం స్తంభించే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ట్రాఫిక్ సమస్యలు కూడా ఈ ఇంధన కొరత కారణంగా మరింత పెరిగాయి. బంకుల వద్ద క్యూలు రోడ్లపైకి విస్తరించడం వల్ల వాహనాల రాకపోకలు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. ట్రాఫిక్ పోలీసులు పరిస్థితిని నియంత్రించేందుకు కృషి చేస్తున్నప్పటికీ, సమస్య పూర్తిగా అదుపులోకి రావడం లేదు.

మొత్తంగా చూస్తే, హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కొరత సాధారణ సమస్యగా కాకుండా నగర జీవన విధానాన్ని ప్రభావితం చేసే స్థాయికి చేరుకుంది. ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు సమన్వయంతో చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంది. అప్పటి వరకు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి తప్పదని స్పష్టమవుతోంది.

---

# డ్రగ్స్ కేసులో పైలట్ రోహిత్ రెడ్డికి బిగ్ రిలీఫ్

- ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో షరతులతో బెయిల్ మంజూరు
- - ప్రతి రోజూ దర్యాప్తు అధికారికి హాజరు ఆదేశం
- - పాస్‌పోర్టు సరెండర్ చేయాలని కోర్టు షరతు
- - సాక్షులను ప్రభావితం చేయొద్దని స్పష్టమైన హెచ్చరిక
- - పోలీసు కస్టడీ విచారణ అనంతరం బెయిల్ మలుపు
- - ఉప్పర్‌పల్లి కోర్టులో నిరాకరణ తర్వాత హైకోర్టు ఆశ్రయం
- - కాల్పుల యత్న ఆరోపణల మధ్య బెయిల్ మంజూరు
- - కేసు దర్యాప్తులో సహకరించాలన్న కోర్టు ఆదేశాలు
- - డ్రగ్స్ కేసులో తదుపరి విచారణపై దృష్టి

**వికారాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**

అగ్ని ప్రమాద సమయంలో అప్రమత్తతే వికారాబాద్ జిల్లా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న ఆయనకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. కేసు తీవ్రత, దర్యాప్తు దశ, ఆరోపణల స్వభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం కొన్ని కఠిన షరతులు విధిస్తూ బెయిల్ మంజూరు చేయడం గమనార్హం.

షరతులతో కూడిన బెయిల్

హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పైలెట్ రోహిత్‌రెడ్డి ప్రతి రోజూ దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాల్సి ఉంటుంది. అలాగే ఆయన తన పాస్‌పోర్టును పోలీసులకు సరెండర్ చేయాలని స్పష్టంగా ఆదేశించింది. విదేశాలకు వెళ్లే అవకాశం లేకుండా నిరోధించే ఉద్దేశంతో ఈ షరతును విధించినట్లు తెలుస్తోంది. అదనంగా, దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సాక్షులను ప్రభావితం చేయకూడదని కోర్టు స్పష్టం చేసింది. కేసులో ఉన్న ఇతర నిందితులతో అనవసర సంబంధాలు పెట్టుకోరాదని, విచారణను ప్రభావితం చేసే చర్యలకు పాల్పడితే బెయిల్ రద్దు అయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించింది.

కేసు నేపథ్యం మొయినాబాద్ పరిధిలోని ఓ ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. సమాచారం ఆధారంగా




ఎస్‌వోటీ పోలీసులు అక్కడికి వెళ్లి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వ్యక్తులు డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించినట్లు కేసు నమోదు చేశారు.

పోలీసుల ప్రకారం, తనిఖీల సమయంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయని, ఎస్‌వోటీ బృందంపై కాల్పులు జరిపేందుకు యత్నించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనతో కేసు మరింత తీవ్రత సంతరించుకుంది. డ్రగ్స్ వినియోగం మాత్రమే కాకుండా, పోలీసులపై దాడికి యత్నించారని నమోదు చేసిన కేసు నేపథ్యంలో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### అరెస్టులు, రిమాండ్

ఈ కేసులో భాగంగా పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు మరో ఇద్దరిని పోలీసులు మార్చి 14న అరెస్టు చేశారు. అనంతరం వారిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కేసులో ప్రధాన నిందితులుగా భావించిన వీరిని పోలీసులు పలుమార్లు కస్టడీలోకి తీసుకొని విచారించారు. దర్యాప్తులో భాగంగా డ్రగ్స్ సరఫరా, వినియోగం, సంబంధిత వ్యక్తుల మధ్య ఉన్న సంబంధాలు, ఆర్థిక లావాదేవీలు వంటి అంశాలపై పోలీసులు దృష్టిసారించారు. ముఖ్యంగా ఈ కేసులో ఉన్న రాజకీయ కోణం, ప్రభావం వంటి అంశాలు కూడా చర్చకు దారితీశాయి.

### కస్టడీ విచారణలో కీలక అంశాలు

పోలీసులు కస్టడీ విచారణలో పలువురు వ్యక్తుల పాత్రను అన్వేషించినట్లు సమాచారం. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు సరఫరా చేశారు? ఫామ్‌హౌస్‌లో జరిగిన కార్యకలాపాల స్వభావం ఏమిటి? వంటి కీలక ప్రశ్నలకు సమాధానాలు వెతికే ప్రయత్నం చేశారు. ఇక ఎస్‌వోటీ బృందంపై కాల్పులకు యత్నించిన ఘటనపై కూడా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఆయుధాలు వినియోగించారా? లేదా బెదిరింపులకే పరిమితమయ్యారా? అనే అంశాలపై ఫోరెన్సిక్ ఆధారాలను సేకరించినట్లు తెలుస్తోంది.

*దిగువ కోర్టులో బెయిల్ నిరాకరణ*

ఈ కేసులో బెయిల్ కోసం పైలెట్ రోహిత్‌రెడ్డి ముందుగా ఉప్పర్‌పల్లి కోర్టును ఆశ్రయించారు. అయితే కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న దిగువ కోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. దీనితో ఆయన హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది.

హైకోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఇరుపక్షాల న్యాయవాదులు విస్తృతంగా వాదనలు వినిపించారు. ఆరోపణల బలం, సాక్ష్యాధారాలు, నిందితుడి సహకారం వంటి అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది.

*హైకోర్టు విచారణ, వాదనలు*

హైకోర్టులో జరిగిన విచారణలో ప్రాసిక్యూషన్ తరఫున కేసు తీవ్రతను వివరించారు. డ్రగ్స్ వినియోగం, పోలీసులపై దాడి యత్నం వంటి అంశాలు సమాజానికి ప్రమాదకరమని వాదించారు. నిందితుడు ప్రభావశీలుడని, బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఇక డిఫెన్స్ తరఫున నిందితుడు విచారణకు సహకరిస్తున్నాడని, ఇప్పటికే కస్టడీ విచారణ పూర్తైందని, జైలులో ఉండాల్సిన అవసరం లేదని వాదించారు. అలాగే ఆరోపణలు నిరూపితమవలసి ఉందని, విచారణ పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వడం సముచితమని తెలిపారు.

*హైకోర్టు నిర్ణయం*

ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు చివరకు సమతుల్య నిర్ణయం తీసుకుంది. కేసు స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటూనే, నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. అయితే విచారణకు ఎటువంటి ఆటంకం కలగకుండా కఠిన షరతులను విధించింది.

ప్రతి రోజూ దర్యాప్తు అధికారికి హాజరు కావడం, పాస్‌పోర్టు సరెండర్ చేయడం వంటి షరతులు విధించడం ద్వారా నిందితుడు దేశం విడిచి వెళ్లకుండా నిరోధించే చర్యలు తీసుకుంది. అలాగే సాక్షులను ప్రభావితం చేయకూడదన్న ఆదేశం ద్వారా విచారణ పారదర్శకంగా కొనసాగేందుకు మార్గం సుగమం చేసింది.

*రాజకీయ, సామాజిక ప్రాధాన్యం*

ఈ కేసు రాజకీయంగా కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. మాజీ ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి ఈ కేసులో అరెస్టవ్వడం, డ్రగ్స్ ఆరోపణలు రావడం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. న్యాయస్థానం ఇచ్చిన తాజా తీర్పుతో ఈ వ్యవహారం మరోసారి వార్తల్లో నిలిచింది.

*తదుపరి చర్యలు*

బెయిల్ మంజూరు అయినప్పటికీ కేసు విచారణ ఇంకా కొనసాగాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు పూర్తయ్యాక చార్జ్‌షీట్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అనంతరం కోర్టులో విచారణ ప్రారంభమై, సాక్ష్యాధారాల ఆధారంగా తుది తీర్పు వెలువడనుంది.

ఇకపై పైలెట్ రోహిత్‌రెడ్డి కోర్టు విధించిన షరతులను కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. వాటిని ఉల్లంఘిస్తే బెయిల్ రద్దు అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఈ కేసు పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో, న్యాయవ్యవస్థలో ఆసక్తికరంగా మారనున్నాయి.

# చంపాపేట్ డివిజన్‌లో ఎంపీ ఈటల రాజేందర్ పర్యటన

- అభివృద్ధి పనులపై దృష్టి.!!!..

**ఎల్ బి నగర్ వెలుతురు ఏప్రిల్ 28:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్‌లో పని చేఉదయం చంపాపేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ పర్యటనలో బైరమల్ గూడా చెరువు, ఎం.ఆర్.ఆర్ కాలనీ, చంపాపేట్ చౌరస్తా, మారుతి నగర్ కాలనీ, సామ సరస్వతి నగర్ కాలనీలను సందర్శించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......**

బైరమల్ గూడా మద్దెల చెరువు మురికి నీటితో కలుషితమై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని పేర్కొన్నారు. గతంలో దివంగత నేత వంగ మధు చేసిన ప్రయత్నాలతో డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడం మరియు పైప్‌లైన్ సామర్థ్యం తక్కువగా ఉండటంతో సమస్య కొనసాగుతోందని తెలిపారు. చెరువులోకి మురికి నీరు రాకుండా అదనపు పైప్‌లైన్ ఏర్పాటు చేసి కెపాసిటీ పెంచే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చెరువు పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పేర్కొంటూ, వాటిని అరికట్టేందుకు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించే విషయంపై కూడా అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎం.ఆర్.ఆర్ కాలనీలో వరదనీటి సమస్య పరిష్కారానికి రూ.6 కోట్లతో బాక్స్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందని, పనులు వేగంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. యాదగిరి నగర్ కాలనీలో రూ.7 కోట్లతో చేపట్టిన వరద కాలువ పనులు దాదాపు 90% పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థలను విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని సూచిస్తూ, ప్రత్యేక అధికారులు ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తాము నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి బిజెపి మాజీ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, శ్వేతా మధుకర్ రెడ్డి, నరసింహ గుప్తా, చింతల సురేందర్ యాదవ్, పవన్ కుమార్, బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు వంగా సిద్ధాంత్ రెడ్డి, సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, లంకల రమేష్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, గూడూరు అవినాష్ రెడ్డి, పాశం శ్రీశైలం, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, సిల్వర్ అనిల్, యోగిరాజ్, శేఖర్, శ్రవణ్, వేణు, నరేందర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, నరేష్, బసంత్, వివిధ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పౌరుడి చేతిలో వజ్రాయుధం ఆర్టీఐ చట్టం.

**ప్రధాన కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి**

**నల్లగొండ ప్రతినిధి వెలుతురు ఏప్రిల్ 28** : ప్రభుత్వ అధికార యంత్రంగాలలో పారదర్శకత, బాధ్యతను కలిగి ఉండేందుకు సమాచార హక్కు చట్టం పౌరుడి చేతిలో వజ్రాయుధం లా పనిచేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ప్రధాన కమిషనర్ విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.





మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులు, అధికార యంత్రాంగాలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్య దేశంలో సమాచారం ఉంటేనే ప్రజలకు ఉపయోగమని, అయితే అలాంటి సమాచారాన్ని అందించే బాధ్యత పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు. ప్రతి పబ్లిక్ అథారిటీ పారదర్శకంగా, బాధ్యతగా సేవలు అందించేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ఇందుకుగాను ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజాసేవకులం అన్న విషయాన్ని మరువరాదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమాచార హక్కు చట్టంలోని చాప్టర్లు, సెక్షన్లు, ఉపవిభాగాలు తదిత అంశాలపై ఆయా సెక్షన్ల వారిగా కూలంకషంగా వివరించారు.

సమాచార చట్టం ప్రకారం సమాచారాన్ని కోరే హక్కు పౌరునికి ఉండడంతో పాటు, రికార్డులను, క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేసే అధికారం కూడా ఉందని తెలిపారు. అధికార యంత్రాంగాలు పౌరులు కోరినప్పుడే సమాచారం ఇవ్వడం కాకుండా సమాచార హక్కు చట్టం, సెక్షన్ 4(1 )బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చే లా అధికార యంత్రంగాలు తయారు కావాలని, ముఖ్యంగా పబ్లిక్ అథారిటీ బాధ్యతలు, విధులు ,నిర్వర్తించే పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు 4 (1) బి రిజిస్టర్ లను అప్డేట్ చేసుకోవాలని, వీటన్నిటిని ప్రజలకు తెలిసే విధంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. పౌరులు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత అధికార యంత్రాంగాలపై ఉందని అన్నారు .రాష్ట్రవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం కింద 1,20,000 దరఖాస్తులు వస్తే లక్ష మందికి సమాచారం ఇచ్చిన ఘనత రాష్ట్రానిదని అన్నారు . 15000 నుండి 20వేల వరకు అప్పీల్స్ రాష్ట్ర సమాచార కమిషన్ కు వస్తున్నాయని తెలిపారు. గడచిన పది నెలల్లో 15 వేల కేసులను రాష్ట్ర సమాచార కమిషన్ పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు . కావాలని సమాచారం ఇవ్వని 15 మంది పౌర సమాచార అధికారులపై చర్యలు కూడా తీసుకోవడం జరిగిందని ,ఇప్పటివరకు 18 జిల్లాలను రాష్ట్ర సమాచార కమిషన్ పర్యటించిందని,4,5 సంవత్సరాలకు పాత కేసులు అన్నింటిని పరిష్కరించడం జరిగిందని, ప్రస్తుతం కమిషన్ వద్ద 10 వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయని , మే 15 నాటికి రెవెన్యూ, మున్సిపల్ తప్ప తక్కిన అన్ని కేసులు పరిష్కరిస్తామని చెప్పారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరుకున్న సమాచారాన్ని పొందే అవకాశం ఉన్నందున పిఐవోలు ,అధికార యంత్రంగాలు ప్రజల పక్షాన ఆలోచించి అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మూడవ పార్టీ ఇన్ఫర్మేషన్, వ్యక్తులు అడిగే సమాచారం ఇవ్వవలసిన సమాచారం, ఇవ్వకూడని సమాచారం, తదితర వివరాలను తెలియజేశారు. రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు భారతదేశంలో అమలు చేస్తున్న వివరాలు తెలియజేస్తూ అధికార యంత్రంగాలు, పిఐఓలు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రపంచంలో సమాచార హక్కు చట్టం అమల్లో భారతదేశం నాలుగో స్థానంలో ఉందని ఆయన వెల్లడించారు. 1766 లో స్వీడన్ దేశంలో సమాచార హక్కు చట్టం కమిషన్ అమలు చేయడం ప్రారంభమైందని, 2005 సంవత్సరంలో భారత దేశంలో ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. మరో సమాచార కమిషనర్ భోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలు, ఉద్దేశాలు, 41b కింద ఇచ్చే సమాచారం తెలియజేస్తూ ఎప్పటికప్పుడు 4 (1) (బి) రిజిస్టర్ వివరాలను అప్డేట్ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రంగాల పై ఉందని, 60 నుంచి 70% అప్పీల్స్ ఫోర్ వన్ బి పైనే వస్తున్నాయని, మరింత సమర్థవంతంగా చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యతను ఆయన తెలిపారు. మరొక కమిషనర్ పీవీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలోని 6(3) కింద దరఖాస్తును బాగా పరిశీలించి, చదివి ఇతర పిఐఓలకు పంపించాలని, మొదటి అథారిటీ సరైన విధంగా చర్య తీసుకుంటే రెండవ అప్పులెట్ అథారిటీకి ఎలాంటి అప్పీల్స్ రావని, అలాగే రికార్డులు సరిగా నిర్వహించాలని సూచించారు. చివరగా రాష్ట్ర సమాచార కమిషనర్ మోషిన్ పర్వీన్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార కమిషన్ ద్వారా వచ్చే నోటీసులు, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫోర్ వన్ బి రిజిస్టర్, దరఖాస్తుల రిజిస్టర్, ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ తదితర అంశాలను వివరించారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అమలులో భాగంగా జిల్లాలో ఎప్పటికప్పుడు దరఖాస్తులను జిల్లా , మండల అధికారులతో సమీక్షించడం జరుగుతున్నదని, అదేవిధంగా అప్పీల్లను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిఎఫ్ఓ రాజశేఖర్, ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు ఉన్నారు.

# గీత కార్మికుల ఆందోళన ఉధృతం చేస్తాం: కేజీకేఎస్

**హైదరాబాద్ , ఏప్రిల్ 28 (వెలుతురు ):**




కల్లుగీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి పట్టింపే లేకుండా పోతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు గోల్కొండ ఎక్స్ రోడ్ లోని సిఐటియు రాష్ట్ర కార్యాలయం లో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఆఫీసు బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా ఇస్తామని కాలం గడుపుతున్నారు. ఒంటె నాలుకకు నక్క ఆశపడ్డట్టు ఎదురు చూడాల్సి వస్తుంది. బాధితులు విసిగిపోయి నిరాహార దీక్ష చేసినప్పటికీ ప్రభుత్వానికి పట్టింపే లేదన్నారు. అంతా బాగా చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వానికి ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన 20 కోట్లు లేవా అని వారు ప్రశ్నించారు. ఎక్స్‌గ్రేషియా 10 లక్షల కు, పెన్షన్ 4వేల కు పెంచుతామని చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని అన్నారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తి చేసే వారందరికీ ప్రమాద నివారణకు కాటమయ్య రక్షణ కవచం జాప్యం లేకుండా ఇవ్వాలని అన్నారు. సభ్యులందరికీ జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. నందనం నీరా ప్రాజెక్టు లోని యంత్రాలు తుప్పు పడుతున్నాయని దానిని వెంటనే ప్రారంభించాలని దీని వలన చుట్టుపక్క గ్రామాలలోని గీత కార్మికులకు ఉపాధి కలుగుతుందని అన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్వదేశీ వస్తువులు వాడాలని చెబుతోంది కల్లు,నీరా స్వదేశీ వస్తువు, ప్రకృతి పానీయం, పక్కా ఆర్గానిక్ అయినా ఇప్పటివరకు గీత కార్మికులకు ఎలాంటి ప్రోత్సాహాన్ని వారు ఇవ్వలేదన్నారు.ప్రతి సొసైటీకి 20 లక్షల రూపాయలు ఇచ్చి ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఇంకా ఈ సమావేశంలో సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య,బొలగాని జయరాములు,గౌని వెంకన్న, బాల్నే వెంకట మల్లయ్య, కార్యదర్శులు ఎస్ రమేష్ గౌడ్,యమగాని వెంకన్న, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కొండం కరుణాకర్, మెరుగు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా మ్యాపింగ్ వేగవంతం చేయాలి

- - మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి
- - 2002 జాబితాను 2025 ఓటరు జాబితాతో అనుసంధానంపై సమీక్ష
- - ఇంటింటి సర్వే వివరాలు తెలుసుకున్న జిల్లా యంత్రాంగం

**మేడ్చల్ వెలుతురు ఏప్రిల్ 28:**




ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుంచి ఉన్న ఓటరు జాబితాను 2025 జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమీక్ష నిర్వహించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు ఫైజన్ అహ్మద్, విజయేందర్ రెడ్డిలతో పాటు డీసీలు, ఈఆర్ఓలు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- - మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- - జిల్లాలో 12 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- - మే 3న మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు పరీక్ష
- - 3,468 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు
- - కరెంట్, నీరు, భద్రతపై ప్రత్యేక ఏర్పాట్లు
- - ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అభ్యర్థులకు సూచన



**మేడ్చల్ వెలుతురు ఏప్రిల్ 28:**

మే 3న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 12 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 3 వేల 468 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని చెప్పారు.

అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. చివరి నిమిషంలో తొందరపడకుండా, హాల్ టికెట్‌లో ఉన్న అన్ని నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో కరెంట్, తాగునీరు వంటి ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సదుపాయాల కోసం మెడికల్ కిట్లు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

దివ్యాంగ అభ్యర్థుల కోసం వీల్‌చైర్లు వంటి ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రావతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ దారి మళ్లిస్తే కఠినచర్యలు

- పెట్రోల్, డీజిల్ కొరతపై ఉన్నతస్థాయి సమీక్ష
- - దారి మళ్లింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

**విజయవాడ ఏప్రిల్ 28 (వెలుతురు):**



ఇంధన కొరత నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా, పంపిణీపై సమగ్రంగా చర్చించిన ఆయన, దారి మళ్లింపులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పెట్రోల్ బంకుల్లో స్టాక్ ఉన్నప్పటికీ లేదని చెప్పి వినియోగదారులను మోసం చేసే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఈ తరహా చర్యలను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. ఇంధన కొరత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని బంకుల్లో రేషన్ విధానాన్ని కొనసాగించాలని అధికారులకు సూచించారు. సరఫరా సమానంగా అందేలా ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం బంకుల మూసివేతలు తగ్గుముఖం పట్టాయని, ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా పెరిగిందని మంత్రి వెల్లడించారు. త్వరలోనే పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల అవసరాలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా ఆక్వా, వరి రైతులకు ఇంధన కొరత తలెత్తకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. వ్యవసాయ కార్యకలాపాలు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై కూడా మంత్రి తీవ్రంగా స్పందించారు. అసత్య సమాచారం వ్యాప్తి చేసి ప్రజల్లో భయాందోళనలు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. టోల్ ఫ్రీ నంబర్ 1967కు పెట్రోల్ బంకులు ఉద్దేశపూర్వకంగా ఇంధనం ఇవ్వడం లేదన్న ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ ఫిర్యాదులపై వెంటనే దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తంగా, ఇంధన కొరత సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు కొనసాగుతాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# పదేళ్లలో హైదరాబాద్‌ను మించి విశాఖ అభివృద్ధి

**అమరావతి ఏప్రిల్ 28 (వెలుతురు):**



మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నాన్ని వచ్చే పదేళ్లలో దేశంలోనే అగ్రగామి ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. గూగుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐ శక్తి కాన్‌క్లేవ్‌లో పాల్గొని ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఐటీ అభివృద్ధిలో హైదరాబాద్ కంటే మెరుగ్గా విశాఖను అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. విశాఖలో పూర్తి స్థాయి ఐటీ ఎకోసిస్టమ్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. కేవలం డేటా సెంటర్లను తీసుకురావడం మాత్రమే కాకుండా, వాటి సమర్థ నిర్వహణకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. దీని ద్వారా ఐటీ రంగంలో దీర్ఘకాలిక స్థిరత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పరిశ్రమలను ఆకర్షించి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రానికి వచ్చే ప్రతి పరిశ్రమకు ప్రభుత్వం అండదండలు అందిస్తుందని హామీ ఇచ్చారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తూ, వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు అందిస్తున్నామని చెప్పారు. దేశానికి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో సుమారు 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని మంత్రి తెలిపారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడిదారుల విశ్వాసాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు, సంస్థల పురోగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తున్నామని లోకేశ్ తెలిపారు. ప్రాజెక్టులు వేగంగా అమలు అయ్యేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని చెప్పారు. మొత్తంగా, విశాఖను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని, వచ్చే పదేళ్లలో నగరం ఐటీ రంగంలో విశేషంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.



# ప్రపంచస్థాయిలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం

- ప్రజలను కూడా ఇందులో భాగస్వామ్యం చేస్తాం
- భవిష్యత్ తరాలకు ఆదర్శ నగరంగా ఫ్యూచర్ సిటీ రూపకల్పన
- గ్రామాల విలీనానికి ప్రజాభిప్రాయ సేకరణకు సీఎం సూచనలు
- సర్పంచ్‌ల వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు
- గ్రామాల్లో సభలు నిర్వహించి తీర్మానాలు చేయాలని పిలుపు
- కలెక్టర్, మంత్రులకు తీర్మానాలు పంపాలని మార్గదర్శనం
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నగర నిర్మాణం లక్ష్యం
- ఆధునిక మౌలిక సదుపాయాలతో సమగ్ర అభివృద్ధి ప్రణాళిక
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్‌కు శంకుస్థాపన
- ప్రజా ప్రతినిధులు–అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచన
- తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురానున్న ఫ్యూచర్ సిటీ

రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 28:

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట సమీపంలో ప్రతిష్టాత్మక ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఫ్యూచర్ సిటీని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే అద్భుత నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ ప్రణాళికలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి రావాలన్న గ్రామాల ఆసక్తిని ప్రభుత్వం గమనిస్తోందని సీఎం పేర్కొన్నారు. ఇప్పటికే పలు గ్రామాల ప్రజలు తమ ప్రాంతాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ముందడుగు వేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక సభలు నిర్వహించి ఫ్యూచర్ సిటీలో విలీనం అంశంపై చర్చించాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో తీర్మానాలు ఆమోదించి, వాటిని జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రికి పంపించాలని సీఎం సూచించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, సమగ్ర అభివృద్ధి దిశగా ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని సీఎం తెలిపారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, సమగ్ర రవాణా వ్యవస్థ, హరిత వాతావరణం, స్మార్ట్ టెక్నాలజీల వినియోగం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ నగరం అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఫ్యూచర్ సిటీ రూపకల్పన జరుగుతుందని సీఎం పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ అవసరాలను తీర్చగల సామర్థ్యంతో నగరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆరోగ్య సేవలు——allinone మోడల్‌గా ఫ్యూచర్ సిటీ నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయ నిర్మాణం ఫ్యూచర్ సిటీ భద్రతా వ్యవస్థకు బలాన్ని ఇస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. భవిష్యత్ నగరానికి అవసరమైన సమగ్ర భద్రతా మౌలిక సదుపాయాలను ముందుగానే ఏర్పాటుచేయడం ద్వారా ప్రజలకు భద్రతా హామీ కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నూతన సాంకేతికత ఆధారిత పోలీసింగ్ విధానాలను అమలు చేస్తూ, స్మార్ట్ సెక్యూరిటీ సిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితేనే ఈ మహత్తర లక్ష్యం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి నిర్ణయంలో ప్రజల అభిప్రాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని, పారదర్శక విధానాలతో ప్రాజెక్టును అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రాంతీయ అభివృద్ధి వేగవంతమవుతుందని సీఎం పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు పట్టణ సదుపాయాలను పొందేలా మారుతాయని, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. రైతులు, స్థానిక ప్రజలకు తగిన పరిహారం, పునరావాసం కల్పిస్తూ సమగ్ర అభివృద్ధిని సాధిస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతుందని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. ఐటీ, పరిశ్రమలు, సేవా రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించే కేంద్రంగా ఈ నగరం ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికపై అధికారులతో సీఎం విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్ట్ అమలులో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొత్తానికి, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ రాష్ట్ర అభివృద్ధికి కీలక మలుపు కావాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజల భాగస్వామ్యం, పారదర్శక విధానాలు, సమగ్ర ప్రణాళికలతో ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు గర్వకారణంగా నిలిచే నగరాన్ని నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.

# మహిళా రిజర్వేషన్ అమలు చేసి తీరుతాం

- ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన
- మహిళల రాజకీయ భాగస్వామ్యానికి కీలక అడుగంటూ వ్యాఖ్యలు
- 40 ఏళ్లుగా బిల్లును అడ్డుకున్నారంటూ కాంగ్రెస్, ఎస్పీపై ఆరోపణలు
- కుటుంబ రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయన్న విమర్శ
- వారణాసి సభలో మహిళల ఆశీస్సులు కోరిన ప్రధాని
- మహిళా సాధికారతే అభివృద్ధి పునాది అన్న మోదీ
- బిల్లుకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం
- అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గబోమన్న హెచ్చరిక
- మహిళా రిజర్వేషన్ అమలు వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం
- దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర పెరగాల్సిన అవసరం ఉందన్న ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)
ఆలస్యం చేస్తూ వస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ రాజకీయ వ్యవస్థలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో మహిళా సాధికారతను అభివృద్ధికి కేంద్రబిందువుగా అభివర్ణించారు. మహిళలు సమాజంలో ముందుకు వస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు కూడా శాసనసభలకు, పార్లమెంట్‌కు చేరాలని తన ఆకాంక్షగా తెలిపారు. ఇది కేవలం రాజకీయ లక్ష్యం కాకుండా సామాజిక మార్పుకు దారి తీసే చర్యగా భావిస్తున్నానని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో తమకు ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని ప్రధాని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఏ పార్టీ ప్రయోజనాల కోసం కాకుండా దేశ మహిళల భవిష్యత్తు కోసం తీసుకొచ్చినదని పేర్కొన్నారు. సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన మహిళలకు కూడా రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ప్రతిపక్షాలు మాత్రం అధికారాన్ని తమ కుటుంబాలకు మాత్రమే పరిమితం చేయాలని చూస్తున్నాయని మోదీ ఆరోపించారు. కుటుంబ రాజకీయాలు దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు కల్పించకుండా వారిని అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.వారణాసికి వచ్చిన సందర్భంగా దేశంలోని మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని ప్రధాని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడమనే మహా యజ్ఞాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నానని పేర్కొన్నారు. ఈ యజ్ఞం విజయవంతం కావాలంటే మహిళల మద్దతు ఎంతో అవసరమని చెప్పారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ కోసం తమ పోరాటం ఇక్కడితో ముగిసిపోదని స్పష్టం చేశారు. చట్టాన్ని అమలు చేసే వరకు తాము వెనక్కి తగ్గబోమని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎంత ప్రతిఘటన వచ్చినా మహిళలకు న్యాయం చేసే దిశగా ముందుకు సాగుతామని చెప్పారు. దేశ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని ప్రధాని నొక్కిచెప్పారు. ప్రస్తుతం మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం ప్రజాస్వామ్యానికి లోపమని పేర్కొన్నారు. మహిళలు నిర్ణయాధికారంలో భాగమైతే పాలన మరింత పారదర్శకంగా, సమర్థంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కీలకమని మోదీ అన్నారు. ఇది కేవలం ఒక చట్టం మాత్రమే కాకుండా, దేశ భవిష్యత్తును మార్చే నిర్ణయమని అభివర్ణించారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మొత్తం మీద, మహిళా రిజర్వేషన్ అంశంపై ప్రధాని మోదీ తన దృఢ సంకల్పాన్ని మరోసారి వెల్లడించారు. ప్రతిపక్షాల విమర్శలను ఎదుర్కొంటూనే, మహిళలకు న్యాయం చేసే దిశగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ బిల్లును అమలు చేయడం ద్వారా భారత రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.



# గూగుల్ రాక ఏపీకి గేమ్ ఛేంజర్

- సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి
- విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు భూమి పూజ
- రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా ఈ రోజు: సీఎం
- విశాఖపట్నం వెలుతురు ఏప్రిల్ 28:
- తర్లువాడ టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందన్న ఆశాభావం
- గిగావాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ నిర్మాణం
- అంతర్జాతీయ డేటా గేట్‌వేగా ఏపీ రూపాంతరం
- ప్రముఖ కంపెనీల పెట్టుబడులకు విశాఖ ఆకర్షణ
- 2028 సెప్టెంబర్ నాటికి నిర్మాణం పూర్తి లక్ష్యం
- భోగాపురం ఎయిర్‌పోర్టు జూలైలో ప్రారంభం
- అనకాపల్లి జిల్లా అభివృద్ధిపై సీఎం విశ్వాసం
- ఎంవోయూలకే కాకుండా అమలులోనూ ముందున్నామన్న ప్రభుత్వం

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:

గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడం రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విశాఖపట్నంలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ రోజు ఏపీ చరిత్రలో మరచిపోలేని మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.




ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, అలాగే గూగుల్ సంస్థకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్ రాష్ట్ర టెక్నాలజీ రంగానికే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధికి కూడా గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందని పేర్కొన్నారు. తర్లువాడ భవిష్యత్‌లో టెక్నాలజీ హబ్‌గా మారబోతుందని సీఎం అభిప్రాయపడ్డారు. టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ సగర్వంగా నిలబడే సమయం దగ్గరలోనే ఉందని చెప్పారు. కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రం ఎప్పుడూ స్వాగతం పలుకుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏఐ డేటా సెంటర్ గిగావాట్ స్థాయి సామర్థ్యంతో పనిచేయనుందని పేర్కొన్న సీఎం, దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ డేటా గేట్‌వేగా మారుతుందని తెలిపారు. సెర్చ్ ఇంజిన్‌గా ప్రారంభమైన గూగుల్ ఇప్పుడు భారత్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే స్థాయికి చేరుకుందని అన్నారు. విశాఖలో ప్రముఖ సంస్థలు పెట్టుబడులకు రావడం శుభపరిణామమని సీఎం పేర్కొన్నారు. అదానీ గ్రూప్ వంటి సంస్థలు ఓడరేవుల రంగంలో కీలక పాత్ర పోషిస్తుండగా, ఎయిర్‌టెల్ కమ్యూనికేషన్ రంగంలో ప్రజలను అనుసంధానిస్తున్నాయని తెలిపారు. ఈ సంస్థల ఆవిష్కరణలు, రాష్ట్రం కల్పిస్తున్న సౌకర్యాలు కలిసివస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణాన్ని 2028 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం వెల్లడించారు. అయితే ముందుగానే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇక మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా భోగాపురం ఎయిర్‌పోర్టును జూలైలో జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. అనకాపల్లి జిల్లా భవిష్యత్‌లో రంగారెడ్డి జిల్లాతో సమానంగా అభివృద్ధి చెందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వ్యాపార నిర్వహణ ఖర్చులు ఇతర ప్రధాన నగరాలతో పోలిస్తే తక్కువగా ఉండటం పెట్టుబడులకు ఆకర్షణగా మారుతోందని సీఎం పేర్కొన్నారు.కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపిన ప్రకారం జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభం కానుందని గుర్తుచేశారు. పెట్టుబడుల విషయంలో కేవలం ఎంవోయూలకే పరిమితం కాకుండా వాటిని కార్యరూపంలోకి తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం ముందంజలో ఉందని సీఎం స్పష్టం చేశారు. ప్రారంభ దశ నుంచే ప్రాజెక్టులను వేగంగా అమలు చేస్తూ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్నామని తెలిపారు. మొత్తంగా, గూగుల్ ఏఐ డేటా సెంటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కీలక మలుపు కానుందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఖర్గేతో హర్కర వేణుగోపాల్ రావు భేటీ

**మహారాష్ట్రంలోని ఎస్ఎస్ఏ వ్యవహారాలపై చర్చ**

వెలుతురు, న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఏఐసీసీ పరిశీలకుడు హర్కర వేణుగోపాల రావు మంగళవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలోని నాందెడ్ జిల్లా పరిధిలో ఎస్ఎస్ఏ (ఎస్ఎస్ఏ)కు సంబంధించిన వ్యవహారాలపై వేణుగోపాల్ రావు ఖర్గేకు వివరాలు సమర్పించారు. జిల్లా స్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలు, ప్రస్తుత పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిసింది. అదేవిధంగా, స్థానిక స్థాయిలో ఉన్న సవాళ్లు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, కేంద్రరాష్ట్ర స్థాయిలో సమన్వయం పెంపుపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. సంబంధిత అంశాలపై పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకువచ్చిన వేణుగోపాల్ రావుకు ఖర్గే అవసరమైన సూచనలు చేసినట్లు సమాచారం. ఈ భేటీతో నాందెడ్ జిల్లా వ్యవహారాలపై మరింత స్పష్టత ఏర్పడినట్లు, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం కానున్నట్లు వర్గాలు పేర్కొన్నాయి.



# రెండో రోజూ పెట్రో కష్టాలు.. వాహనాల బారులు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:

హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజూ 'పెట్రో' కష్టాలు కొనసాగాయి. ప్రధానంగా డీజిల్ కొరత వాహనదారులను వేధిస్తోంది. సోమవారం రోజంతా ఎక్కడ చూసినా వాహనాలు బారులుదీరి కన్పించాయి. రాష్ట్రంలో తగినన్ని నిల్వలున్నాయని పౌర సరఫరాల శాఖ చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. చాలాచోట్ల 'నో స్టాక్' బోర్డులు దర్శనమిచ్చాయి.

ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలవ్యాప్తంగా డీజిల్ అమ్మకాలు దాదాపు నిలిచిపోయాయి. 'అదిగో అక్కడ ఉంది..ఇక్కడ ఉందంటూ' జరిగే ప్రచారాలతో వాహనదారులు క్యాన్లు చేతపట్టుకుని పరుగులు పెడుతున్నారు. ప్రధానంగా కీలక కూడళ్లలో ఉన్న బంకుల వద్ద వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ఒకవైపు భానుడి భగభగలు, మరోవైపు పెట్రోల్ కోసం గంటల తరబడి వేచి చూడాల్సి రావడంతో వినియోగదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఆటో డ్రైవర్లు బంకుల వద్దే పడిగాపులు పడుతుండగా..కార్లు, టిప్పర్లు, లారీలు బంకుల వద్దే నిలిచిపోయి ఉన్నాయి. కొన్నిచోట్ల వాహనాలు రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి.

సరఫరాలో జాప్యంతోనే: చమురు సంస్థలు సరఫరాలో జాప్యం చేస్తుండటం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని, నిల్వలు నిండుకోవడంతోనే 'నో స్టాక్' బోర్డులు పెట్టాల్సి వస్తోందని డీలర్లు చెబుతున్నారు. 'పెట్రోలు, డీజిల్ దొరకదనే వదంతులు, ధరలు పెరుగుతాయనే ప్రచారంతో అందరూ అవసరానికి మించి కొనడం కూడా పరిస్థితికి మరో కారణం' అని డీలర్లు చెబుతున్నారు.

రాష్ట్రంలో ఇదీ పరిస్థితి: హైదరాబాద్ నగరంలో ఉప్పల్, ఎల్బీనగర్, రామంతాపూర్, చంచల్‌గూడ, కేపీహెచ్‌బీ ప్రాంతాల్లో కొన్ని బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు పెట్టారు.నీ నిల్వలు నిండుకోవడంతో కామారెడ్డిలోని సిరిసిల్ల రోడ్డు పాత జాతీయ రహదారిపై ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును మూసివేశారు. నీ ఉమ్మడి మెదక్ జిల్లాలో డీజిల్ కొరత తీవ్రంగా ఉంది. చాలా ప్రాంతాల్లో బంకుల ఎదుట వందల వాహనాలు బారులుదీరి ఉన్నాయి. నీ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ ప్రభావం మరింతగా ఉంది. ఆలంపూర్, ఐజా ప్రాంతాల్లో 'నో స్టాక్' బోర్డులు కనిపించాయి.





# మోదీ సభ విజయవంతానికి బీజేపీ యాక్షన్ ప్లాన్

- 300 డివిజన్ల నుంచి భారీ జన సమీకరణ లక్ష్యం
- బూత్ స్థాయి నుంచి నాయకత్వం వరకు సమన్వయం
- సభ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించిన అగ్రనేతలు
- భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి
- సోషల్ మీడియా, ప్రచారంపై ప్రత్యేక వ్యూహం
- మోదీ రాకతో రాష్ట్ర రాజకీయాల్లో మార్పు: రామచందర్‌రావు
- ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని పిలుపు
- పార్టీ శక్తి ప్రదర్శనగా సభను మలచే లక్ష్యం
- జిల్లాల వారీగా మరిన్ని సమీక్షా సమావేశాలు నిర్ణయం



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28:**

తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అగ్రనేతలు విస్తృత సన్నాహక సమావేశం నిర్వహించారు. రాబోయే బహిరంగ సభను విజయవంతం చేయడమే లక్ష్యంగా సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి కార్యాచరణను ఖరారు చేశారు. ముఖ్యంగా జన సమీకరణ, సభా వేదిక ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రచార వ్యూహాలపై సమగ్రంగా చర్చించి పార్టీ శ్రేణులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షత వహించారు. ఆయనతో పాటు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి, ఎంపీలు కే లక్ష్మణ్, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ శాసనసభాపక్షం నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీలు అంజి రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, మల్క కొమురయ్య, పార్టీ సంస్థాగత ఇన్‌ఛార్జి చంద్రశేఖర్ తివారి తదితరులు హాజరయ్యారు.

*300 డివిజన్ల నుంచి జన సమీకరణపై ఫోకస్**

సమావేశంలో ప్రధానంగా సైబరాబాద్, హైదరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలోని సుమారు 300 డివిజన్ల నుంచి భారీగా ప్రజలను సమీకరించే దిశగా వ్యూహాలు రచించారు. ప్రతి డివిజన్ నుంచి లక్ష్యాలను నిర్ధారించి, బూత్ స్థాయి కార్యకర్తల నుంచి మండల, జిల్లా నాయకత్వం వరకు సమన్వయం కల్పించాలని సూచించారు. ప్రజలను పెద్ద ఎత్తున తరలించేందుకు ప్రత్యేక రవాణా ఏర్పాట్లు, బస్సులు, వాహనాల వినియోగంపై చర్చించారు. అలాగే సభా ప్రాంగణంలో కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు వంటి అంశాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా ప్రతి విభాగానికి బాధ్యతలను కేటాయించి, సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని నాయకత్వం స్పష్టం చేసింది.

*భద్రతా, ప్రచార ఏర్పాట్లపై చర్చ**

ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత కీలకమని పేర్కొంటూ, సంబంధిత అధికారులతో సమన్వయం పెంచాలని నిర్ణయించారు. సభా వేదిక, మార్గదర్శక మార్గాలు, పార్కింగ్ ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రచార కార్యక్రమాల్లో భాగంగా సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వినియోగంపై కూడా చర్చించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రచార బృందాలను ఏర్పాటు చేసి, మోదీ పర్యటనకు సంబంధించిన సమాచారం ప్రజలకు విస్తృతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

**మోదీ రాకతో రాజకీయ మార్పు: రామచందర్‌రావు**

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ, ప్రధాని మోదీ మూడోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వస్తుండటం ప్రత్యేకత కలిగిన అంశమని పేర్కొన్నారు. ఆయన రాకతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని అభిప్రాయపడ్డారు.

దేశవ్యాప్తంగా భాజపా బలపడుతున్న నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో కూడా తమ పార్టీ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా తెలంగాణలో కూడా భవిష్యత్తులో భాజపానే అధికారంలోకి వస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం**

సమావేశంలో పాల్గొన్న నేతలు పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేసి సభ విజయవంతం కావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బూత్ స్థాయిలో చురుకుదనం పెంచి, ప్రజలను సభకు తీసుకురావడంలో సమన్వయం కీలకమని పేర్కొన్నారు.

అలాగే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు తమ తమ పరిధిలో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో ఉత్సాహాన్ని పెంచాలని సూచించారు. మోదీ పర్యటనను పార్టీ శక్తి ప్రదర్శనగా మలచాలని నాయకత్వం దృష్టి సారించింది.

*సమన్వయంతో విజయవంతం చేయాలన్న లక్ష్యం**

మొత్తం మీద ఈ సమావేశం ద్వారా భాజపా తెలంగాణలో మోదీ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, అన్ని స్థాయిల్లో సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు స్పష్టమైంది. భారీ జన సమీకరణతో సభను విజయవంతం చేసి పార్టీ బలాన్ని చాటాలని అగ్రనేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాబోయే రోజుల్లో జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా మరిన్ని సమీక్షా సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లను వేగవంతం చేయాలని నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాజకీయాల్లో మోదీ పర్యటన కొత్త చర్చలకు దారి తీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# సేవాదళ్ కాంగ్రెస్ కు కీలక విభాగం

- - స్వాతంత్ర్య కాలం నుంచి కొనసాగుతోంది
- - దేశంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా?
- - నరేంద్రమోదీ నియంతలా పాలిస్తున్నారు

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్






హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 28: నాంపల్లిలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమర్థ శిక్షణ శిబిరం కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఆయన, అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే సేవాదళ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ పార్టీకి ఇది కీలక భాగమని తెలిపారు. కేంద్ర స్థాయిలో కూడా సేవాదళ్ బలమైన నిర్మాణంతో పనిచేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం విధానాలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తూ, సంస్థలను నిర్వీర్యం చేసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే చర్యలు జరుగుతున్నాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్, పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ ప్రస్తుతం వివిధ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారని అన్నారు. బీఆర్ఎస్‌ను గతంలో ఆదరించిన ప్రజలు ఇప్పుడు దూరమవుతున్నారని పేర్కొన్నారు. పార్టీ అంతర్గత వివాదాలతో కేసీఆర్ కుటుంబం సతమతమవుతోందని వ్యాఖ్యానించారు.

ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, పదవుల కోసం పోటీ పడే పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. తెలంగాణ ఇచ్చిన క్రెడిట్ మొత్తం సోనియా గాంధీకే దక్కుతుందని తెలిపారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించాల్సిన సమయంలో, గత పాలన వల్ల రాష్ట్రం వెనుకబడిందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సేవాదళ్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ శిబిరంలో భాగంగా సేవాదళ్ కార్యకర్తలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలి

- తాగునీటి సరఫరా మెరుగ్గా ఉండాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి
- ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ ఏప్రిల్ 28 (వెలుతురు):**





*హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్ హనుమకొండ వెలుతురు ఏప్రిల్ 28: ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 29 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు గురించి సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఎదురవుతున్న సమస్యలు, తీసుకుంటున్న పరిష్కార చర్యలు, గ్రామాలలో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వాటి పురోగతి, తదితర అంశాలపై మందుతో షాపుల అధికారులతో మంత్రి సమీక్ష చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ* రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఏ విధంగా జరిగేది, ప్రస్తుతం ఎలా ధాన్యం కొనుగోలు చేస్తున్నారనే అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు పారదర్శకంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ప్రక్రియ గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కొనుగోలు గురించి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ రైతులతో మాట్లాడి అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా అధికారిని ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మండల వ్యవసాయ అధికారి, ఎంపీవో, ఎంపీడీవో, తహసిల్దార్లు పర్యవేక్షించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు ఎక్కడ కూడా తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. అవసరమైన చోట బావులను అద్దెకు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలవకుండా తాగునీటి సరఫరా చేయాలన్నారు. లబ్ధిదారులు నిర్మించుకునే ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రానీయకుండా చూడాలని, సమీప ప్రాంతాల్లో ఇసుక లభించే చోట నుండి ఇంటి నిర్మాణానికి ఇసుక తెచ్చుకునే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. బడి వాటర్ కార్యక్రమానికి తగిన ప్రణాళిక రూపొందించుకొని ముందు కు సాగాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల ప్రాంగణ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండే విధంగా చూడాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదిత అంచనాలు రూపొందించి అందజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాపౌట్స్ లేకుండా లేకుండా చూసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు యాక్షన్ ప్లాన్ ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా పెద్దగా పెరిగే చెట్ల మొక్కలను నాటే విధంగా చూసుకోవాలన్నారు. రోడ్లు, ఇండ్లలో మొక్కలు నాటిందుకు మొక్కలు సిద్ధం చేయాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు తెలియజేశారు. ఆయిల్ పామ్ సాగు చేసుకునే విధంగా రైతులు కా అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారులకు తెలియజేశారు. ఆయిల్ పామ్ వంటసాగుతో రైతులకు కలిగే లాభాల గురించి తెలియజేయాలన్నారు. ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న పంచాయతీరాజ్ పనులను పూర్తి చేయాలన్నారు. అవసరమైన చోట్ల చెక్ డ్యాములు, ఫీడర్ చానల్స్ నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు, తాగునీటి సరఫరా పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా ప్రతినిధులుగా అధికారులుగా ప్రజలకు సేవలందించాలన్నారు. ప్రభుత్వ సంస్థల ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాల జాబితా సిద్ధం చేసి ఉంచాలని తహసిల్దార్ ప్రసాదరావు ఆదేశించారు. 213 మహిళా సంఘాలకు స్టీల్ ప్లేట్స్, గ్లాసులు పిచ్చమైన వాటి వినియోగించాలన్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగం చేయకుండా చూడాలని దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ నిర్దేశిత లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలములో మొత్తం 13 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు తెలిపారు. కోనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం తరలింపులో ఇక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వంద శాతం కొనుగోళ్లను చేపట్టనున్నట్లు తెలిపారు. జూన్ రెండు నాటికి అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేయించే విధంగా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

# ఆటోమొబైల్ బైక్ దొంగను అరెస్ట్ చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు

**జగద్గిరిగుట్ట , ఏప్రిల్ 28 (వెలుతురు ):**




జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ దొంగతన కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించారు. విశ్వసనీయ సమాచారం మేరకు సారోలు వెంకటేష్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి మొత్తం 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. జగద్గిరిగుట్ట డీఐ నరేంద్ర రెడ్డి వివరాలు వెల్లడిస్తూ,, నిందితుడు రాత్రి మరియు మధ్యాహ్న సమయంలో ఇళ్ల ముందు, వైన్ షాపుల వద్ద పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తుండేవాడని తెలిపారు. ఇతడు పాత నేరస్థుడని, గతంలో కూడా మాదాపూర్, గచ్చిబౌలి, జీడిమెట్ల, కూకట్పల్లి ప్రాంతాల్లో ఇలాంటి కేసుల్లో అరెస్ట్ అయిన వ్యక్తి అని తెలిపారు.

నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, జ్యుడీషియల్ కస్టడీకి పంపించారని తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర రెడ్డి మరియు క్రైమ్ స్టాఫ్‌ను ఖుత్బుల్లాపూర్ డీసీపీ కోటి రెడ్డి, ఏసీపీ బాలగంగి రెడ్డి అభినందించారు.

# మే 2న జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

**వెలుతురు ప్రతినిధి నల్లగొండ ఏప్రిల్ 28: :**




మే 2న నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించి జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. జాబ్ మేళా పై రూపొందించిన గోడపత్రికను మంగళవారం అయన తన చాంబర్లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ జిల్లాలలో జాబ్ మేళాలను నిర్వహించనున్నదని తెలిపారు. ఇందులో భాగంగా మే 2 న నల్గొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలకు సంబంధించిన ఉద్యోగార్థులకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు రాష్ట్రంలోని పెద్ద కంపెనీలు పాల్గొంటున్నాయని, మ్యానుఫ్యాక్చరింగ్, బ్యాంకింగ్, డిజిటల్ మీడియా, ఫైనాన్స్, హెల్త్ కేర్ ,ఐటి ,బిజినెస్ సేవలు, కస్టమర్ సర్వీస్, లాజిస్టిక్స్, హాస్పిటల్ రంగాలలో అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనదలచే అభ్యర్థులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యూత్ అండ్ స్పోర్ట్స్ మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసుకోవడం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే వెబ్ పోర్టల్ https://satg.telangana.gov.in ప్రజా పాలన పోర్టల్ ను స్కాన్ చేసుకొని రిజిస్టర్ చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన సర్వీసుల శాఖ అధికారి అక్బర్ ఆలీ ,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సతీష్, జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ, డీఈవో బిక్షపతి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఈ జిల్లా మేనేజర్ దుర్గారావు తదితరులు ఉన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7231/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com